జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi


సంపుటి :03 | సంచిక :171 | పేజీలు 8 | వెల : 5 | మార్చి 05 బుధవారం 2025




# కూటమి.. ఓట్ల సునామీ

**రాష్ట్రంలో అధికార కూటమికి ప్రజలు మరోసారి బ్రహ్మారథం పట్టారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో మొదటిసారి జరిగిన ఉమ్మడి గుంటూరు- కృష్ణా, ఉమ్మడి తూర్పు- పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ విజయం కట్టబెట్టారు.**

- రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో భారీ మెజారిటీతో గెలుపు
- ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు 82,320 ఓట్ల ఆధిక్యం
- పేరాబత్తుల రాజశేఖరానికి 77,461 ఓట్ల మెజారిటీ
- ఎన్డీయే ప్రభుత్వంపై ప్రజల్లో చెక్కుచెదరని ఆదరణ



అమరావతి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని చూపుతున్న ఎమ్మెల్సీలు రాజశేఖరం, ఆలపాటి రాజేంద్రప్రసాద్

రాష్ట్రంలో అధికార కూటమికి ప్రజలు మరోసారి బ్రహ్మారథం పట్టారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో మొదటిసారి జరిగిన ఉమ్మడి గుంటూరు–కృష్ణా, ఉమ్మడి తూర్పు- పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ విజయం కట్టబెట్టారు. ఈ స్థానాల్లో కూటమి అభ్యర్థులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖరం భారీ మెజారిటీలతో గెలుపొందారు. దాదాపు తొమ్మిది నెలల క్రితం జరిగిన సాధారణ ఎన్నికల్లో 164 అసెంబ్లీ స్థానాలు, 21 లోక్‌సభ స్థానాలు గెలుచుకున్న కూటమికి ప్రజల్లో ఆదరణ చెక్కు చెదరలేదని, మరింతగా పెరిగిందని ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు మొదటి ప్రాధాన్య ఓటుతోనే గెలుపొందడం ఒక ప్రత్యేకత అయితే.. శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగా భారీ మెజారిటీలు సాధించడం మరో విశేషం. 2024 సాధారణ ఎన్నికల్లో కూటమి 57 శాతం ఓట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా ఈ ఎన్నికల్లో అంతకు మించి 65 శాతం ఓటు షేర్‌తో సత్తా చాటింది. తమ ప్రభుత్వ విధానాలు, చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారనడానికి ఈ ఎన్నికలో ప్రజలు బ్రహ్మారథం పట్టడమే నిదర్శనమని కూటమి పార్టీల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యావంతులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వంపై విశ్వాసాన్ని ఈ ఎన్నికల ద్వారా మరోసారి చాటిచెప్పారని విశ్లేషిస్తున్నారు. అధికార కూటమిలోని మూడు పార్టీల నాయకుల నుంచి కార్యకర్తల వరకు ఏకతాటిపై నడిచి అఖండ విజయం సాధించారు.

**అఖండ విజయం**

ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పీడీఎఫ్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావుపై 82,320 ఓట్ల భారీ మెజారిటీ సాధించారు. ఆయనకు 1,45,057 ఓట్లు వచ్చాయి. ఇవి మొత్తం చెల్లుబాటయిన ఓట్లలో 67.51 శాతం.



## ఆదోనికి పోసాని తరలింపు

గుంటూరు: సినీ నటుడు పోసాని కృష్ణమురళిని వరుస కేసులు వెంటాడుతున్నాయి. రోజుకు ఒక జైలు అన్నట్టుగా ఆయన జీవితం మారిపోయింది. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నరసరావుపేట పీఎస్ లో నమోదైన కేసులో పోసాని గుంటూరు జైల్లో ఉన్నారు. మరోవైపు కర్నూలు జిల్లా ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కూడా పోసానిపై కేసు నమోదయింది. దీంతో, ఆదోని త్రీ టౌన్ పోలీసులు గుంటూరు జిల్లా జైల్లో ఉన్న పోసానిని పీటీ వారెంట్‌పై అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గుంటూరు నుంచి ఆయనను ఆదోనికి తరలించారు.



## టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ విజయోత్సవాలు

**మరో ఇద్దరి గెలుపుతో టిడిపికి తిరుగు లేదన్న లోకేశ్**

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కువగా రెడ్‌బుక్‌పైనే చర్చ సాగుతోంది.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని అంటూ వైసీపీ విమర్శిస్తోంది.. అయితే, రెడ్‌బుక్‌పై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి నారా లోకేష్.. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ విజయోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెడ్ బుక్ తన పని తాను చేసుకువెళ్తుందన్నారు.. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకునే పక్రియ స్టార్ అయ్యిందన్నారు.. అయితే, ఎవరినో వదిలేస్తాం అనే ఆలోచన మాత్రం వద్దు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు లోకేష్.. ఇక, ఈవీఎం అయినా బ్యాలెట్ అయిన గెలుపు కూటమిదే అన్నారు. 9 నెలల్లో పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది.. ఇప్పుడు 9 నెలల పాలనలో సీఎం చంద్రబాబు విజయం సాధించారు.. భారీ మెజారిటీతో గెలిస్తేనే గెలుపు అని నేను ఆనాడే చెప్పాను.. ఇంకో ఇద్దరు నాయకులు మండలికి వస్తున్నారు. కౌన్సిల్ లో ఉన్న మొత్తం 5 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలకు గాను అన్నింటినీ టీడీపీ కైవసం చేసుకుంది. భారీ మెజారిటీతో ఇంతటి విజయాన్ని అందించిన గ్రాడ్యుయేట్లకి, గెలుపు కోసం కష్టపడిన ఎమ్మెల్యేలకు, కూటమి నేతలకు, నా ప్రాణ సమానమైన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పులివెందుల ఎమ్మెల్యే వన్ డే ఎమ్మెల్యే.. డిపాజిట్ రాదని కనీసం పోటీకి కూడా పెట్టలేదని ఎద్దేవా చేశారు.. జగన్ చేస్తున్న పనులకు, కొత్త పేరు పెట్టాం.. 'వన్ డే ఎమ్మెల్యే'.. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా కోసం, ఒక రోజు అసెంబ్లీకి వచ్చి హడావిడి చేసి బెంగళూరు పారిపోతాడు అంటూ సెటైర్లు వేశారు మంత్రి నారా లోకేష్.



## ఉద్యోగార్థుల వయోపరిమితి పెంపు

అమరావతి: ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వయోపరిమితిని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాన్ యూనిఫామ్ ఉద్యోగాలకు వయోపరిమితి 34 నుంచి 42 ఏళ్లకు, యూనిఫామ్ ఉద్యోగాలకు వయోపరిమితి రెండేళ్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే నియామకాలకు వయోపరిమితి పెంపు వర్తిస్తుందని ప్రభుత్వం తెలిపింది. ఏపీపీఎస్సీతో పాటు పలు ఏజెన్సీలు నిర్వహించే డైరెక్ట్ రిక్రూట్మెంట్ పరీక్షలకు సైతం ఈ వయోపరిమితి పెంపు వర్తించనుంది.

## మహిళల రక్షణ కోసం శక్తియాప్: అనిత



అమరావతి: మహిళలపై లైంగిక వేధింపులు అరికట్టేందుకు, పని ప్రదేశాలలో వారికి రక్షణ కల్పించేందుకు కొత్తగా 'శక్తి' యాప్‌ను తీసుకొస్తున్నామని ఏపీ హోంశాఖ మంత్రి అనిత తెలిపారు. మహిళా దినోత్సవం రోజున ఈ యాప్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించబోతున్నారని వెల్లడించారు. మహిళలపై లైంగిక వేధింపులు, దిశ చట్టంపై శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం దిశ చట్టానికి చట్టబద్ధత కల్పించిందో లేదో గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని అనిత నిలదీశారు.

## గతంలో ఎప్పుడూ ఇలా విసిలను బెదరించలేదు

**సభలో ఆధారాలు చూపినా చర్చకు ముందుకు రాలే**

**ప్రభుత్వం తోకముడించదన్న మండలిలో విపక్షనేత బొత్స**



**అమరావతి:** రాష్ట్రంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల బలవంతపు రాజీనామాలపై విచారణకు సవాల్ చేసిన ప్రభుత్వం తీరా మండలిలో ఆధారాలు చూపగానే తోకముడిచిందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. అసెంబ్లీ బయట మీడియా పాయింట్‌లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలతో కలిసి ఆయన మాట్లాడుతూ వీసీలతో బలవతంగా రాజీనామాలు చేయించారనే ఆరోపణలపై విచారణకు సిద్దమంటూ సవాల్ చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధారాలు చూపగానే ఎందుకు వెనక్కివెళ్ళారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో స్వాతంత్రం వచ్చిన తరువాత ఎక్కడా, ఎప్పుడూ ఇలా వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించిన ఘటనలు లేవని అన్నారు. గవర్నర్ నియమించిన విసిలని ఉన్నత విద్యా శాఖ మండలి చైర్మన్, కార్యదర్శులు ఏ విధంగా రాజీనామాలు చేయమని ఆదేశిస్తారు? ఒకేసారి 17 మంది వీసీలు రాజీనామా చేయడంపై జ్యుడీషియల్ విచారణ జరపాలని కోరాం. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధారాలు చూపాలంటూ సవాల్ విసిరారు. తీరా సభలో అన్ని వివరాలను ముందుంచడంతో, దానిపై సమాధానం చెప్పలేక దబాయింపులు, బుకాయింపులకు దిగారు. పరుష పదజాలంతో దూషణలకు తెగబడ్డారు. వీసీలు తప్పు చేస్తే విచారించండి, వారిపై చర్యలు తీసుకోండి, ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ ప్రభుత్వం మారగానే వైస్ ఛాన్సలర్లతో బలవంతంగా రాజీనామాలు చేయించడం దారుణం. ఇది మొత్తం విద్యా వ్యవస్థకే కళంకం అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ అనేది ఈ రాష్ట్రానికి జీవనాడి. ఈ ప్రాజెక్ట్ పేరు చెప్పగానే వైఎస్సార్ గుర్తుకు వస్తారు. ఈ ప్రాజెక్ట్‌ను 45.72 మీటర్లతో నిర్మించినప్పుడే విద్యుత్ ఉత్పత్తి, విశాఖ స్టీల్ ఎ÷–లాంట్‌కు నీరు, ఉత్తరాంధ్రకు తాగునీరు అందుతాయి. కానీ ప్రభుత్వం పోలవరం ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేస్తోంది. పోలవరం ప్రాజెక్ట్‌ను కేంద్రమే నిర్మించి ఇవ్వాలి. కానీ చంద్రబాబు మాత్రం తన స్వలాభం కోసం కాంట్రాక్టర్ల కోసం తామే నిర్మిస్తామని బాధ్యత తీసుకున్నారు. చివరికి పోలవరం ఎత్తుపైన కూడా చంద్రబాబు రాజీ పడుతున్నారు. రికార్డులను పరిశీలిస్తే ఇందులో వాస్తవాలు బయటపడతాయి. దీనిపై వివరణ ఇవ్వాలని మండలిలో ప్రభుత్వాన్ని నిలదీశాం. కానీ ప్రభుత్వం నుంచి దీనిపై సూటిగా సమాధానం రాలేదు. పోలవరం ఎత్తును తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని అర్థమవుతోంది. వైఎస్సార్‌సీపీగా దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో చేనేత కార్మికులను గాలికి వదిలేసింది. దీనిపై మండలిలో ప్రశ్నిస్తే శవాల మీద పేలాలు ఏరుకుంటున్నారంటూ మాపై ప్రభుత్వం ఎదురుదాడి చేస్తోంది. బీసీల గురించి మాట్లాడితే ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేస్తారా? చేనేత కార్మికుల కోసం రూ.వెయ్యి కోట్ల నిధిని పెడతానని మోసం చేసిన ఘనత చంద్రబాబుది.

## డీ లిమిటేషన్‌తో ఎంపి సీట్లు తగ్గవు

**హైదరాబాద్:** డీలిమిటేషన్ ద్వారా దక్షిణాదిలో ఒక్క పార్లమెంట్ సీటు కూడా తగ్గదని ప్రధాని మోదీ చెప్పారని భాజపా రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ తెలిపారు. జనగణన చేసిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ ఖరారు చేస్తారని వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎంపీ లక్ష్మణ్ మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. 2011తో పోలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లో జనాభా తగ్గింది. జనాభా తగ్గినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్లమెంట్ సీట్లు తగ్గవు. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో 153 సీట్లు తెలంగాణలో పెంచాలని పెట్టారు. దక్షిణాది వ్యక్తికి జాతీయ అధ్యక్ష పదవి అని ఎక్కడా చర్చలేదు. 11 రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించాం.. త్వరలోనే అన్ని రాష్ట్రాలకు ప్రకటిస్తాం. డీపీఆర్ సర్వే సక్రమంగా చేయకపోతే ట్రిపుల్ ఆర్ వెనుకకు వెళ్తుంది. భారాస చేసిన తప్పునే కాంగ్రెస్ చేస్తే ఎట్లా? బీసీల్లో 10శాతం ముస్లింలను కలపకపోతే ఆమోదిస్తాం. కులగణన తప్పుల తడకగా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డికి అవగాహన లేదు. భాజపా బలం పెరుగుతుందని రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుంది. ఆయనే మిగతా నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నాం. సీఎం మార్పు అనేది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశం.

జమిలి ఎన్నికలపై చర్చ జరుగుతోంది.. ఇప్పటికే రెండు మూడు సమావేశాలు జరిగాయి. కుల గణన చేపట్టి రేవంత్ రెడ్డి ఏ ఒక్కరిని సంతృప్తి పరచలేదని లక్ష్మణ్ అన్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

**న్యూఢిల్లీ:** బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గత విచారణ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోడానికి ఎంత సమయం తీసుకుంటారో స్పీకర్‌తో సంప్రదించి వివరాలు అందించాలని ధర్మాసనం ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయడానికి ఇప్పటి వరకు తమకు ఎలాంటి నోటీసులు రాలేదని, సాంకేతికంగా ఇది గమనించాల్సిన విషయమని రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈనెల 22లోపు నోటీసులకు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ మాహిస్ జార్జ్‌ల ధర్మాసనం మార్చి 25కి వాయిదా వేసింది.

## కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు

**హైదరాబాద్:** భారాస అధినేత, ఎమ్మెల్యే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విజయ్‌పాల్‌రెడ్డి వేసిన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై కోర్టులో విచారణ జరిగింది. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్.. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలను లేవనెత్తాల్సిన బాధ్యత ఆయనపై ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కొన్ని నెలలుగా ఆయన అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడం లేదని, ఇలా సమావేశాలకు హాజరు కాకుంటే


చట్టప్రకారం అనర్హుడిగా ప్రకటించవచ్చన్నారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయాలని ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. కాగా.. ఈ వ్యాజ్యంలో జోక్యం చేసుకోవడానికి కోర్టు పరిధి ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిల్‌కు అర్హత లేదని శాసనసభ వ్యవహారాల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, కోర్టులు జోక్యం చేసుకోవచ్చని.. ఈ మేరకు వాదనలు వినిపించడానికి గడువు కావాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోరడంతో.. విచారణను కోర్టు 2 వారాలకు వాయిదా వేసింది.

## వ్యవసాయంపై అవగాహనలేని సీఎం

**హైదరాబాద్:** వ్యవసాయంపై అసలు సీఎం రేవంత్‌రెడ్డికి కొంచెం కూడా అవగాహన లేదని, అందుకే పంటలు ఎండుతున్నా.. చీమకుట్టినట్టుగా లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు ఏ కారణం చేత మరణించినా రూ.5 లక్షల పరిహారం అందించే పథకం రైతు బీమా.. రైతు చనిపోయిన ఏడు పని దినాలలో రైతు కుటుంబానికి పరిహారం అందేదన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పథకాలలో ఒకటి రైతు బీమా, రైతుబంధు అని యూఎన్ఓకు చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ సంస్థ ప్రకటించిందని గుర్తుచేవారు. రైతు బీమా పథకం ప్రవేశపెట్టిన తరువాత డిసెంబర్ 4, 2023 బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే వరకు రాష్ట్రంలో 1,18,197 మంది రైతులు మరణించగా రూ.5,909.85 కోట్లు ఆ రైతు కుటుంబాలకు పరిహారంగా అందించడం జరిగిందని పేర్కొన్నారు. రైతు బీమా పథకం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.6122.65 కోట్లు ఎల్ఐసీకి ప్రీమియంగా చెల్లించిందని తెలిపారు. ఏడాదికి రూ.1500 కోట్లకు గాను రెండో విడత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.750 కోట్ల ప్రీమియం చెల్లించని కారణంగా ఏడు వేల పైచిలుకు కుటుంబాల పరిహారం పెండింగ్‌లో ఉన్నాయని నిరంజన్ రెడ్డి తెలిపారు. 15 నెలలలో 440కి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు రాదు, నీళ్లు రావు, రైతుబంధు రాదు, రైతు బీమా ప్రీమియం చెల్లించరు.. మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమిస్తున్నది? కాంగ్రెస్ అభయహస్తంలో వ్యవసాయానికి రూ.3 లక్షల వడ్డీ లేని రుణం అన్నారు. 24 గంటల కరెంటు అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ మొదలే పెట్టలేదు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఖాళీలను భర్తీ చేయలేదని విమర్శించారు. అసైన్డ్ పోడు భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం అని దాని ఊసెత్తడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను కుదువపెట్టి రైతు భరోసా కోసం అని రూ.10 వేల కోట్లు తెచ్చి రెండు నెలలు అవుతుంది.. మూడెకరాల వరకు రైతులకు కూడా రైతు భరోసా నిధులు పడలేదు. మూడెకరాల వరకు రైతు భరోసా ఇచ్చామని వ్యవసాయ మంత్రి చెబుతుంటే.. మూడెకరాల వరకు రైతులకు డబ్బులు వేయాలని ఉప ముఖ్యమంత్రి చెబుతున్నారు. పది వేల కోట్లు తెచ్చిన ప్రభుత్వానికి రూ.750 కోట్లు రైతు బీమా ప్రీమియం చెల్లించడానికి ప్రభుత్వానికి ఎందుకు మనసు రావడంలేదు? ఇది రైతు అనుకూల ప్రభుత్వమా? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు బీమాను ప్రభుత్వం నీరు గార్చే ప్రయత్నం చేస్తుంది. రైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే సాగునీళ్లు లేక, కరెంటు లేక రైతుల పొలాలు ఎండుతున్నాయి, పశువులకు మేతగా మారుతున్నాయి, రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు సతమతం అవుతున్నారు. యాసంగి సీజన్ మొదలయ్యే సమయానికి సమీక్ష చేయడంలో ప్రభుత్వం విఫలమయింది. రాష్ట్ర ప్రభుత్వ అన్ని వైఫల్యాలకు కారణం కేసీఆర్ అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటుంది. రైతులు పంటలు వేసుకున్న తర్వాత రైతు కమీషన్ చైర్మన్ కోదండరెడ్డితో రైతులు పంటలు వేసుకోవద్దు అని చెప్పించారు. ఆ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖా మంత్రి చెప్పకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో సాగునీళ్లకు కొరత లేదని చెప్పించారు. మరి నీటికి, కరెంటుకు సమస్య లేకుంటే రైతులు దేనికి ఆందోళన చెందుతున్నట్లు ప్రభుత్వం సాగునీటి మీద సమీక్ష ఎందుకు చేయలేదు? అని నిరంజన్ రెడ్డి నిలదీశారు.

# నేటినుంచి ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్: తెలంగాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు పది లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. మొత్తం 1,532 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టిక్కెట్లపై క్యూర్ కోడ్‌లను సైతం ముద్రించటం విశేషం. ఇక పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ వంటి సమస్యలు తలెత్తకుండా సీసీ కెమెరా సర్వైలెన్స్, పెద్ద సంఖ్యలో స్క్వాడ్ లను సైతం ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహాణకు బోర్డ్ సర్వం సిద్దం చేసిందని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు.. మార్చి 5వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు




ఈసారి కూడా ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈసారి ఇంటర్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీనిని స్కాన్ చేస్తే పరీక్షా కేంద్రం లొకేషన్ సులువుగా తెలుసుకోవచ్చు. ప్రశ్నపత్రంపై సీరియల్ నెంబరు ముద్రిస్తున్నారు. దీంతో ఏ నెంబర్ ఉన్న పేపర్.. ఏ విద్యార్థికి వెళ్తుందో సులువుగా తెలుస్తుంది. ఒకవేళ అది బయటకు వచ్చినా వెంటనే ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థిదనే విషయాన్ని సులభంగా గుర్తించవచ్చు. ఈ పరీక్షల వేళ.. స్మార్ట్ వాచ్‌లతోపాటు అనలాగ్ వాచ్‌లను సైతం నిషేధిస్తున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ సారి పరీక్షల వేళ.. చేతి గడియారాలనూ కూడా అనుమతించడం లేదు. ఇంటర్ బోర్డు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)ని ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని సీసీ కెమెరాలను ఈ కేంద్రంతో అనుసంధానించారు. మొత్తం 75 మంది సిబ్బంది.. ఈ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించనున్నారు. విద్యార్థుల పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఈ హెల్ప్‌లైన్ నెంబరు 92402 05555 ను సంప్రదించవచ్చునని బోర్డు కార్యాలయం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభమైనాయి. మార్చి 1వ తేదీ నుంచి మొదటి సంవత్సరం, మార్చి 3వ తేదీ నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమైనాయి. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు.. హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకొనేందుకు వాట్సప్ నెంబర్‌ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు

చేసిన సంగతి తెలిసిందే.

# విస్తరణ దిశగా బిజెపి అడుగులు !

మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఘనవిజయం తరవాత బిజెపి ఏ మాత్రం తగ్గడంలేదు. ఢిల్లీ గెలుపును ఆకాశమంత చేసి ప్రచారం చేసుకున్నారు. ఢిల్లీ ఎన్నికలకు ముందే జరిగిన వరుస ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా రావడంతో ఇక బిజెపి మరింత దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంది. జమిలి ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం జరుగుతున్న వేళ బీజేపీ సత్తా చాటి తనకు తిరుగులేదన్న సంకేతాలు ఇచ్చింది. బీహార్‌లోనూ సొంతంగా పాగా వేసేలా ప్రయత్నాలు మొదలు పెట్టారు. బెంగాల్లో మరోమారు తమవంతుగా ప్రయత్నాలు చేపట్టారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బిజెపికి అత్యంత ముఖ్యం. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి ఎత్తుల ముందు కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేక పోతోంది. అంబేద్కర్, రాజ్యాంగం పేరుతో కాంగ్రెస్ ఎంత రచ్చ చేసినా ప్రజలు పెద్దగా పట్టించుకోరు. అలాగే బిజెపి ఎత్తులన్నీ కాంగ్రెస్‌ను పెద్ద దెబ్బకొట్టేలా ఉంటాయి. ఇవేవీ పెద్దగా ప్రభావం చూపవని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు కొట్టి పారేసినా.. ప్రజల్లో నాటుకున్న భావనలను మాత్రం తోసిపుచ్చలేం. బీజేపీ కూటమి వరుస విజయాలు బిజెపిని తిన్నగా కూర్చోనివ్వడం లేదు. అందుకే దక్షిణాదిలో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది. తమిళనాడు, కేరళలో త్వరలో ఎన్నికలు రానున్నాయి. అన్నీ అనుకున్నట్టు జరిగితే బీజేపీతో చేతులు కలిపేందుకు ఆయా రాష్ట్రాల్లో చిన్నాచితక పార్టీలు క్యూ కడుతున్నాయి. ఢిల్లీ విజయం బీజేపీకి జాతీయ స్థాయిలో మరింత బలాన్ని ఇచ్చింది. అలాగే రేపు జరగగబోయే వివిధ రాష్ట్రాల ఎన్నికలకు కూడా బూస్ట్ కానుంది. తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో మున్ముందు మేలు చేస్తుందనే భావన ఉంది. ఈశాన్య రాష్ట్రాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయలేకపోయినా.. దేశంలో అంతటా బిజెపికి బలం ఉందని చెప్పుకోవడానికి పనికి వస్తుంది. చిన్న రాష్ట్రాలనైనా గుప్పిట పెట్టుకోవాల్సిందే అన్నది బిజెపి రాజకీయం. దేశ రాజకీయాలు ప్రధానంగా ఉత్తర భారతదేశం చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. కాబట్టే ఇటు ఈశాన్య రాష్ట్రాలను జాతీయ పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. అక్కడ లోక్‌సభ స్థానాలు కూడా చాలా తక్కువ కావడం అందుకు మరో కారణం. కానీ బిజెపి వచ్చాక ఈ చిన్న రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలన్న లక్ష్యంతో పనిచేసింది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా పాగా వేయాలన్న పట్టుదలతో ఉంది. అందుకే తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎపిలోనూ పాగా వేయకున్నా బలపడాలన్న పట్టుదలతో ఉంది. అందుకే టిడిపితో కలిసి అధికారం పంచుకుంది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు దక్షిణాదిలో బిజెపికి తురుపు ముక్క కానున్నారు. ఆయన సనాతన ధర్మం పేరుతో చేస్తున్న యాత్రలకు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుత సమీకరణాలను మాత్రం బిజెపి బాగా అధ్యయనం చేయడం ద్వారా రానున్న ఎన్నికల నాటికి బలోపేతం కావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. వీటన్నింటిపై అమిత్ షా బీజేపీ రాష్ట్ర స్థాయిలో ఉన్న అగ్రనాయకత్వాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు. ఇలా ప్రతి అంశంపై చర్చించిన బీజేపీ పెద్దలు మార్గనిర్దేశనం చేయబోతున్నట్లు సమాచారం. అమిత్ షా రాష్ట్ర రాజకీయాల్లో తరచూ జోక్యం చేసుకుని ఎలా ముందుకు వెళ్లాలో సూచిస్తున్నారు. విచిత్రమేమంటే ఏడు దశాబ్దాల పాలనలో కాంగ్రెస్ అనుసరించిన సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్రమోద, అమిత్ షాలు అమలు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడం, పార్టీల్లో సీనియర్లను పక్కన పెట్టడం, ముఖ్యమంత్రులను మార్చడం తదితర నిర్ణయాలన్నీ గతంలో కాంగ్రెస్ చేసి చూపింది. బిజెపి రాజకీయాల తీరు కాంగ్రెస్ సంస్కృతికి ఏ మాత్రం భిన్నంగా లేవనడానికి అనేక నిర్ణయాలు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ మొత్తం వ్యవహారంలో అధికారమే లక్ష్యంగా మోడీ ద్వయం అడుగులు వేస్తోంది. మన్మోహన్ సింగ్‌ను కీలుబొమ్మ ప్రధానమంత్రిగా అభివర్ణించిన వారే

మోడీ హయాంలో ఇప్పుడంతా కీలుబొమ్మలుగా మారారు. మోదీ హయాంలో బిజెపి కూడా కాంగ్రెస్ మాదిరే అధిష్ఠానవర్గాన్ని అత్యంత బలోపేతంగా మార్చి ప్రజలు, వారు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల అభిప్రాయానికి విలువలేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నది. మోదీ హవా కూడా ఆయన ఆకర్షణ ఓట్లు తేగలిగినంత కాలమే సాగుతుంది. స్థానికంగా బలహీనులైన, కీలుబొమ్మలైన నేతలను ప్రోత్సహిస్తే కేంద్రం బలహీనపడ్డప్పుడు తదనుగుణంగా రాష్ట్రాల స్థాయిలో కూడా బిజెపి కుప్పకూలిపోతుంది. అయితే ఇకముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపైనే భవిష్యత్ రాజకీయం ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు బిజెపి అధ్యక్షపదవికి ఎన్నిక జరగాల్సి ఉంది. బలమైన నేతకోసం గాలిస్తున్నారు. పార్టీని వ్యూహాత్మకంగా ముందుకు తీసుకుని వెళ్లగలిగే నేతకావాలి. దక్షిణాదికి చెందిన నేతల్లో ఒకరిని కూడా పరిశీంచే అవకాశం ఉంది. నిజానికి వెంకయ్యనాయుడు లాంటివారు పార్టీలో ఉండివుంటే అధ్యక్షపదవికి అవకాశం ఉండేది. దక్షిణాదిలో అలాంటి నేతలు లేరనే చెప్పాలి. తెలంగాణలో కూడా సమర్థుడైన, బలమైననేతను పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోవాల్సి ఉంది. నిజానికి బిజెపి ఇప్పుడు మైనార్టీలో ఉంది. ముందుగా మెజార్టీ సాధించే ప్రయత్నాలు చేయడానికి మోడీద్వయం ఆలోచనచేస్తూ ఉంటుంది. ఎన్‌డిఏగా ఉన్నప్పటికీ సొంత బలం కోసమే బిజెపి ప్రయత్నాలు చేస్తుంది. అది కూడా ఈ యేడు మొదలు పెట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీని బలోపేతం చేయడం, అన్ని రాష్ట్రాల్లో అధికారం దక్కించు కోవడమే బిజెపి ముందున్న ప్రధాన లక్ష్యంగా చూడాలి. బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న పార్టీలు ఒక్క తాటిపైకి రావడానికి కసరత్తు కూడా పెద్దగా జరగడం లేదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలన్నీ కూడా అవకాశం కోసం చూస్తున్నాయి. ఇప్పటికే బిఆర్ఎస్, టీఎంసీ,డీఎంకే,ఎన్సీపీ, శివసేన ,ఎస్పీ, ఆర్జేడీ పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నాయి. హిందీ వ్యతిరేకతతో తమిళనాడు సిఎం స్టాలిన్ తన స్థానం పదిలం చేసుకునే పనిలో ఉన్నారు. బిజెపిని నిలువరించాలని అనుకుంటున్న శక్తులను కూడగట్టాలని చూస్తున్నా.. ఎవరికి కాలం కలసి రావడం లేదు. అన్ని ప్రాంతీయ పార్టీలు జట్టుగా బీజేపీపై రాజకీయ పోరాటం కోసం ఎజెండా సిద్ధం చేసే కసరత్తు చేస్తే తప్ప ఫలితం ఉండదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న ప్రాంతీయ పార్టీలు లెక్కలు వేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పాటుపై మరింత వేగం పెంచే అవకాశం కోసం చూస్తున్నాయి. అయతే అది సాధ్యం కాదని ఇప్పటికే తేలింది.

# కాంగ్రెస్‌లో కీచురాళ్ల రొద

**పదవుల కోసం పార్టీనే భ్రష్టు పట్టించే నేతలు**

**గట్టిగానే వార్నింగ్ ఇచ్చేలా మీనాక్షి నటరాజన్ చర్యలు**

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్‌లో సన్వయం లోపించిందా ..అంటే ఔననే సమాధానం వస్తోంది. విమర్శలను గట్టిగా తిప్పికొడ్డంలో విఫలం అవుతున్నారు. అలాగే మీనాక్షి నటరాజన్ వచ్చాక వేగంగా పరిణామాలు మారు తున్నాయి. వీటిని ఆధారం చేసుకుని సిఎం రేవంత్ రెడ్డిని మార్చడం ఖాయమని బిజెపినేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ఇవన్నీ ఎలా ఉన్నా కాంగ్రెస్‌లో మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నచందంగా ఉన్నారు. అయితే మీనాక్ష నటరాజన్ కొంత కటువుగానే ఉంటానని సంకేతాలు ఇచ్చారు. తీన్మార్ మల్లన్న పార్టీ నుంచి సస్పెండ్ చేయడం,కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ నివాసంలో మున్నూరు కాపు నేతల సమావేశంపైనా ఆమె గట్టిగానే మందలించారు. ఈ క్రమంలో ఆమె కటువువగా ఉంటే కనీసం పార్టీలో కట్టుబాట్లు అయినా కఠినంగా

ఉంటాయని పలువురు భావిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. ఎవరికి వారు తామే గొప్పఅనుకుంటారు. వాడి పీకుడెంత అన్న ధోరణిలో ఉంటారు. ఇలాంటి సందర్భంలో మీనాక్షి రావడంతో కొంత పార్టీలో ఆందోళన, అలజడి మొదలయ్యిందనే చెప్పాలి. గత కొంతకాలంగా అధికార కాంగ్రెస్ పార్టీ కట్టుబాట్లకు ఆ పార్టీ సీనియర్ నాయకులే తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారు. అధికారం దక్కడంతో తమకు తిరుగు లేదని భావిస్తున్నారు. నిజానికి కెసిఆర్ కుటుంబ పాలన, అహంకారం, బిజెపి నుంచి బండి సంజయ్‌ను మార్చడం ఇత్యాదికారణాల వల్ల కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. అంతేకానీ కాంగ్రెస్‌పై ప్రేమతో ప్రజలు ఓట్లు వేయలేదు. దీనిని విస్మరించిన నేతలు ఇక తమకు తిరుగులేదన్నరీతిలో వ్యాఖ్యలుచేస్తున్నారు. గ్రామస్థాయి లో సమస్యలను విస్మరిస్తున్నారు. అందుకే ఇటీవల హద్దుమీరుతున్న ఈ నాయకుల తీరు పట్ల అధిష్ఠానాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వీరి వైఖరి వల్ల కాంగ్రెస్ పార్టీ ఎ÷-పుడూ ఇంతేనని ప్రజల్లో బలంగా నాటుకున్న అభిప్రాయం మరింత బలపడింది. అందుకే పార్టీ గీత దాటుతున్న వారిని కట్టడి చేయడంలో భాగంగానే రాష్ట్ర పార్టీ ఇంచార్జిగా మీనాక్షి నటరాజన్‌ను నియమించినట్టు చెబుతున్నారు. తన తొలి సమావేశంలోనే పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని మీనాక్షి నటరాజన్ హెచ్చరించడం ఈ వాదనకు బలం చేకూర్చుతోంది. పార్టీ నేతలను కట్టడి చేయడంలో పూర్వ ఇంచార్జీ దీపాదాసు మున్షీ విఫలం అయిందని అధిష్ఠానం భావించడం వల్లనే కొత్త ఇంచార్జీని నియమించినట్టు పార్టీ వర్గాల సమాచారం. అలాగా మీనాక్షి కూడా కటౌట్లకు, పొగడ్తలకు, సన్మానాలకు దూరంగా ఉంటున్నారు. ఇకపోతే అధికారంలోకి రావడంతో కొందను పదవుల కోసం పట్టుబడుతున్నారు. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులు ఆశించే కొందరు సీనియర్లు పార్టీ పెద్దలను బ్లాక్‌మెయిల్ చేయడానికి వెనుకాడటం లేదన్న వాదనా ఉంది. వీటికి తోడుగా తాజాగా ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ కూడా తోడైందని చెబుతున్నారు. పార్టీలో పదవులను పొందాలనుకునే నాయకులు నయానో భయానో పార్టీ పెద్దలను బెదిరించడానికి కుల రాజకీయాలకు తెర లేపారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మంత్రివర్గం లో ఎలాగైనా స్థానం సంపాదించే వ్యూహంతో మొదట పార్టీ వైఖరితో సంబంధం లేకుండా సీనియర్ నాయకుడు వివేక్ వెంకటస్వామి పెద్ద ఎత్తునా మాలల సభ నిర్వహించారు. నిజానికి ఆయనింటినుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి ఉన్నా..ఇంకా అసంతృప్తిని ప్రకటిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరిని ప్రశ్నించే విధంగా వివేక్ వెంకటస్వామి తన సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టేలా సభలుపెట్టి సవాల్ విసిరారు. మంత్రివర్గ విస్తరణలో స్థానం సంపాదించడానికే ఆయన కొంత బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారన్న ఫిర్యాదులు అధిష్ఠానానికి అందాయి. ఈ నేపథ్యంలో ఆయన ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలకు వివరణ ఇచ్చుకోక తప్పలేదని అంటున్నారు. అలాగే ఇటీవల మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ కూడా తన సామాజికవర్గం నేతలతో సమావేశం నిర్వహించి పార్టీ ముఖ్యులపై తీవ్ర ఆరోపణలు చేసారు. సికింద్రాబాద్ బరిలో దానం నాగేందర్‌కు కాకుండా తనకు టికెట్ ఇచ్చి ఉంటే గెలిచేవాడనని అంజన్‌కుమార్ యాదవ్ వ్యాఖ్యనించారు. ఎంపి టికెట్ నిర్ణయం అనేది అధిష్ఠానం తీసుకున్న నిర్ణయమే తప్ప అది రాష్ట్ర నాయకుల నిర్ణయమన్న విషయం కాదన్నది అంజన్‌కుమార్ యాదవ్ వంటి సీనియర్ నాయకుడికి తెలియదనుకోవడానికి లేదు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీని దక్కించుకోవడానికే తన సామాజికవర్గం నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ పెద్దలను పరోక్షంగా దారికి తెచ్చుకునే వ్యూహంతోనే అంజన్‌కుమార్ యాదవ్ ఈ సమావేశం ఏర్పాటు చేసి ఉంటారని రాజకీయ పరిశీలకులు కూడా అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటికే ఆయన తనయుడు రాజ్యసభ ఎంపిగా ఉన్నారు. అయినా తనకు కూడాపదవి కావాలన్నది ఆయన కోరిక. అంజన్‌కుమార్ యాదవ్ బాటలోనే మరో సీనియర్ నాయకుడు వి హనుమంతరావు తన సామాజిక వర్గం నేతలతో సమావేశం ఏర్పాటు చేసి పదవులలో తమ సామాజికవర్గం నేతలకు అన్యాయం జరిగిందనే వాదన గట్టిగా వినిపించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవి కోసమే విహెచ్ ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు అధిష్ఠానం పెద్దలు భావిస్తున్నట్టు తెలిసింది. సొంత పార్టీ నేతలతో కాకుండా ప్రతిపక్ష పార్టీలలో ఉన్న తమ సామాజిక వర్గం నేతలను కూడా ఈ సమావేశానికి విహెచ్ ఆహ్వానించడమే కాకుండా మున్నూరు కాపులకు కాంగ్రెస్ హయాంలో అన్యాయం జరుగుతుందనే విమర్శలు చేయించడాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం కోరేలా ఉంది.

## భక్తులకు అండగా పరమాత్ముడు!

**తిరుమల:** భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి కలిగిన వారికి ఏదో రూపంలో అండగా ఉంటూనే ఉంటారు. శరణాగతి కోరుకుంటే అభయం ఇస్తుంటాడు. భక్తితో తనను శరణు వేడుకున్న వారికి అండగా ఉంటానని మన పురాణాలు, ఉపనిశత్తులు చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయిన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్త్వాన్నీ, లక్షణాల్నీ విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్త్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి. భక్తులు తమకు ఇష్టమైన ఒక దేవతా మూర్తిని స్వీకరించి, సమస్త దేవతలనూ, సమస్త జగత్తునూ ఆ మూర్తిలోనే ఉన్నట్టు భావించి, పరదేవతగా ఉపాసించడం ద్వారా భక్తిని కలిగి ఉండాలి. మనసు మరే ఇతర విషయాల మీద, ఇతర దేవతా రూపాల మీద కాకుండా... ఆ ఇష్టదేవతామూర్తి పైనే నిరంతరం లగ్నం కావాలి. భగవంతుడు అనేక విభూతులలో, అనేక కార్యాలు చేస్తూ, వేర్వేరు పేర్లతో, వేర్వేరు రూపాలతో, వేర్వేరు తత్త్వాలుగా కనిపిస్తాడు. మనం ఏ రూపంలో భక్తితో కొలిస్తే భగవంతుడు ఆ రూపంలో మనకు సాక్షాత్కరిస్తాడు. మానవుడు తాను

కల్పించుకొనే మానవ సంబంధాలనే భగవంతునితో కల్పించు కొని... తద్వారా భగవంతునికి మరింత చేరువ కాగలడు.

# కోలాహలంగా సినీ హీరో తేజేశ్వర్ పుట్టినరోజు వేడుకలు

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



రాష్ట్ర వన్నియకుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, చిత్తూరు టిడిపి అధ్యక్షులు సి ఆర్ రాజన్ తనయుడు ప్రముఖ సినీ హీరో సి ఆర్ తేజేశ్వర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

తిరుచానూరు వద్దగల రాష్ట్ర వన్నియకుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ , చిత్తూరు టిడిపి అధ్యక్షులు సి ఆర్ రాజన్ స్వగృహం వద్ద ఆయన సూచనల మేరకు సి ఆర్ తేజేశ్వర్ పుట్టినరోజు వేడుకలను కోలాహలంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలలో భాగంగా సి ఆర్ తేజేశ్వర్ అభిమానులు, సి ఆర్ రాజన్ అనుచరులు సి ఆర్ రాజన్ స్వగృహం వద్దకు భారీ ఎత్తున చేరుకున్నారు. ఈ నేపథ్యంలో కార్తీక్ పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి, సిఆర్ రాజన్ కుటుంబ సభ్యుల మధ్య సి.ఆర్ తేజేశ్వర్ భారీ కేక్ ను కట్ చేసి శాలువాలతో సత్కరించి సిఆర్ తేజేశ్వర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సి ఆర్ తేజేశ్వర్ మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలు అభిమానుల నడుమ జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉంది అని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలలో నటించి ప్రేక్షకులను అలరింప చేస్తానని స్పష్టం చేసారు. అంతకుముందు సి ఆర్ తేజేశ్వర్ రేణిగుంటలో గల శ్రీ రాజరాజేశ్వరి దేవి జ్ఞానపీఠంలో అమ్మవారిని దర్శించుకున్నారు. పీఠాధిపతి మూర్తి స్వామి సీఆర్ తేజేశ్వర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ,టిడిపి కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిళ్ల కు గురికావొద్దు:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



విద్యార్థులు ఒత్తిళ్లకు గురికావొద్దు సీఎం రేవంత్తెలంగాణ వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిలషించారు. బంగారు భవిష్యత్తుకు మరో అడుగు వేస్తున్న తరుణంలో లక్ష్యంపైనే గురిపెట్టాలని ఒక సందేశంలో రేవంత్ పేర్కొన్నారు.

# బీజేపీ జాతీయా ఆధ్యక్ష పదవి రేసులో కిషన్ రెడ్డి..సంజయ్..!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



పార్టీ జాతీయా అధ్యక్షుడి ఎంపిక కోసం బిజెపి తీవ్రంగా కసరత్తు చేస్తోంది. తెలంగాణ నుంచి జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ముందు వరుసలో ఉన్నట్లు తెలుస్తోంది. వీరితోపాటు ప్రహ్లాద్ జోషి, ధర్మేంద్ర ప్రధాన్,మనోహర్ లాల్, మనోజ్ సిన్హా రేసులో ఉన్నారు. కిషన్ రెడ్డి,సంజయ్ ఒకరికి పగ్గాలు అప్పగించి సౌత్లో పార్టీని మరింత పటిష్ఠం చేయాలని బిజెపి యోచిస్తున్నట్లు సమాచారం మార్చ్ 15 వరకు దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# విస్తరణ దిశగా బిజెపి అడుగులు !

మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఘనవిజయం తరవాత బిజెపి ఏ మాత్రం తగ్గడంలేదు. ఢిల్లీ గెలుపును ఆకాశమంత చేసి ప్రచారం చేసుకున్నారు. ఢిల్లీ ఎన్నికలకు ముందే జరిగిన వరుస ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా రావడంతో ఇక బిజెపి మరింత దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంది. జమిలి ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం జరుగుతున్న వేళ బీజేపీ సత్తా చాటి తనకు తిరుగులేదన్న సంకేతాలు ఇచ్చింది. బీహార్లోనూ సొంతంగా పాగా వేసేలా ప్రయత్నాలు మొదలు పెట్టారు. బెంగాల్లో మరోమారు తమవంతుగా ప్రయత్నాలు చేపట్టారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బిజెపికి అత్యంత ముఖ్యం. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి ఎత్తుల ముందు కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేక పోతోంది. అంబేద్కర్, రాజ్యాంగం పేరుతో కాంగ్రెస్ ఎంత రచ్చ చేసినా ప్రజలు పెద్దగా పట్టించుకోరు. అలాగే బిజెపి ఎత్తులన్నీ కాంగ్రెస్‌ను పెద్ద దెబ్బకొట్టేలా ఉంటాయి. ఇవేవీ పెద్దగా ప్రభావం చూపవని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు కొట్టి పారేసినా.. ప్రజల్లో నాటుకున్న భావనలను మాత్రం తోసిపుచ్చలేం. బీజేపీ కూటమి వరుస విజయాలు బిజెపిని తిన్నగా కూర్చోనివ్వడం లేదు. అందుకే దక్షిణాదిలో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది. తమిళనాడు, కేరళలో త్వరలో ఎన్నికలు రానున్నాయి. అన్నీ అనుకున్నట్టు జరిగితే బీజేపీతో చేతులు కలిపేందుకు ఆయా రాష్ట్రాల్లో చిన్నాచితక పార్టీలు క్యూ కడుతున్నాయి. ఢిల్లీ విజయం బీజేపీకి జాతీయ స్థాయిలో మరింత బలాన్ని ఇచ్చింది. అలాగే రేపు జరగగబోయే వివిధ రాష్ట్రాల ఎన్నికలకు కూడా బూస్ట్ కానుంది. తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో మున్ముందు మేలు చేస్తుందనే భావన ఉంది. ఈశాన్య రాష్ట్రాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయలేకపోయినా.. దేశంలో అంతటా బిజెపికి బలం ఉందని చెప్పుకోవడానికి పనికి వస్తుంది. చిన్న రాష్ట్రాలనైనా గుప్పిట పెట్టుకోవాల్సిందే అన్నది బిజెపి రాజకీయం. దేశ రాజకీయాలు ప్రధానంగా ఉత్తర భారతదేశం చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. కాబట్టే ఇటు ఈశాన్య రాష్ట్రాలను జాతీయ పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. అక్కడ లోక్‌సభ స్థానాలు కూడా చాలా తక్కువ కావడం అందుకు మరో కారణం. కానీ బిజెపి వచ్చాక ఈ చిన్న రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలన్న లక్ష్యంతో పనిచేసింది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా పాగా వేయాలన్న పట్టుదలతో ఉంది. అందుకే తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఏపిలోనూ పాగా వేయకున్నా బలపడాలన్న పట్టుదలతో ఉంది. అందుకే టిడిపితో కలిసి అధికారం పంచుకుంది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు దక్షిణాదిలో బిజెపికి తురుపు ముక్క కానున్నారు. ఆయన సనాతన ధర్మం పేరుతో చేస్తున్న యాత్రలకు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుత సమీకరణాలను మాత్రం బిజెపి బాగా అధ్యయనం చేయడం ద్వారా రానున్న ఎన్నికల నాటికి బలోపేతం కావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. వీటన్నింటిపై అమిత్ షా బీజేపీ రాష్ట్ర స్థాయిలో ఉన్న అగ్రనాయకత్వాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు. ఇలా ప్రతి అంశంపై చర్చించిన బీజేపీ పెద్దలు మార్గనిర్దేశనం చేయబోతున్నట్లు సమాచారం. అమిత్ షా రాష్ట్ర రాజకీయాల్లో తరచూ జోక్యం చేసుకుని ఎలా ముందుకు వెళ్లాలో సూచిస్తున్నారు. విచిత్రమేమంటే ఏడు దశాబ్దాల పాలనలో కాంగ్రెస్ అనుసరించిన సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్రమోద, అమిత్ షాలు అమలు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడం, పార్టీల్లో సీనియర్లను పక్కన పెట్టడం, ముఖ్యమంత్రులను మార్చడం తదితర నిర్ణయాలన్నీ గతంలో కాంగ్రెస్ చేసి చూపింది. బిజెపి రాజకీయాల తీరు కాంగ్రెస్ సంస్కృతికి ఏ మాత్రం భిన్నంగా లేవనడానికి అనేక నిర్ణయాలు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ మొత్తం వ్యవహారంలో అధికారమే లక్ష్యంగా మోడీ ద్వయం అడుగులు వేస్తోంది. మన్మోహన్ సింగ్‌ను కీలుబొమ్మ ప్రధానమంత్రిగా అభివర్ణించిన వారే మోడీ హయాంలో ఇప్పుడంతా కీలుబొమ్మలుగా మారారు. మోదీ హయాంలో బిజెపి కూడా కాంగ్రెస్ మాదిరే అధిష్ఠానవర్గాన్ని అత్యంత బలోపేతంగా మార్చి ప్రజలు, వారు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల అభిప్రాయానికి విలువలేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నది. మోదీ హవా కూడా ఆయన ఆకర్షణ ఓట్లు తేగలిగినంత కాలమే సాగుతుంది. స్థానికంగా బలహీనులైన, కీలుబొమ్మలైన నేతలను ప్రోత్సహిస్తే కేంద్రం బలహీనపడ్డప్పుడు తదనుగుణంగా రాష్ట్రాల స్థాయిలో కూడా బిజెపి కుప్పకూలిపోతుంది. అయితే ఇకముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపైనే భవిష్యత్ రాజకీయం ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు బిజెపి అధ్యక్షపదవికి ఎన్నిక జరగాల్సి ఉంది. బలమైన నేతకోసం గాలిస్తున్నారు. పార్టీని వ్యూహాత్మకంగా ముందుకు తీసుకుని వెళ్లగలిగే నేతకావాలి. దక్షిణాదికి చెందిన నేతల్లో ఒకరిని కూడా పరిశీంచే అవకాశం ఉంది. నిజానికి వెంకయ్యనాయుడు లాంటివారు పార్టీలో ఉండివుంటే అధ్యక్షపదవికి అవకాశం ఉండేది. దక్షిణాదిలో అలాంటి నేతలు లేరనే చెప్పాలి. తెలంగాణలో కూడా సమర్థుడైన, బలమైననేతను పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోవాల్సి ఉంది. నిజానికి బిజెపి ఇప్పుడు మైనార్టీలో ఉంది. ముందుగా మెజార్టీ సాధించే ప్రయత్నాలు చేయడానికి మోడీద్వయం ఆలోచనచేస్తూ ఉంటుంది. ఎన్‌డిఎగా ఉన్నప్పటికీ సొంత బలం కోసమే బిజెపి ప్రయత్నాలు చేస్తుంది. అది కూడా ఈ యేడు మొదలు పెట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీని బలోపేతం చేయడం, అన్ని రాష్ట్రాల్లో అధికారం దక్కించు కోవడమే బిజెపి ముందున్న ప్రధాన లక్ష్యంగా చూడాలి. బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న పార్టీలు ఒక్క తాటిపైకి రావడానికి కసరత్తు కూడా పెద్దగా జరగడం లేదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలన్నీ కూడా అవకాశం కోసం చూస్తున్నాయి. ఇప్పటికే బిఆర్ఎస్, టీఎంసీ,డీఎంకే,ఎన్సీపీ, శివసేన ,ఎస్పీ, ఆర్జేడీ పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నాయి. హిందీ వ్యతిరేకతతో తమిళనాడు సిఎం స్టాలిన్ తన స్థానం పదిలం చేసుకునే పనిలో ఉన్నారు. బిజెపిని నిలువరించాలని అనుకుంటున్న శక్తులను కూడగట్టాలని చూస్తున్నా.. ఎవరికి కాలం కలసి రావడం లేదు.

# కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ వీరంకి 10వ వర్ధంతి కార్యక్రమం

**(ఉదయం న్యూస్) విజయవాడ::-**



టిడిపి బలోపేతానికి మాజీ కార్పొరేటర్ వీరంకి డాంగే కుమార్ ఎనలేని కృషి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ వీరంకి 10వ వర్థంతి కార్యక్రమంవిజయవాడ : బిసి నాయకుడు, మాజీ కార్పొరేటర్ వీరంకి డాంగే కుమార్ 10వ వర్థంతి కార్యక్రమం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం జరిగింది. ముందుగా వీరంకి డాంగే కుమార్ చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన వీరంకి డాంగే కుమార్ మూడు సార్లు తెలుగుదేశం పార్టీ నుంచి కార్పొరేటర్ గా గెలిచి పార్టీ బలోపేతం చేయటంతో పాటు, డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ వారి సమస్య పరిష్కారం కృషి చేసేవాడని కొనియాడారు. ప్రతి క్షణం డివిజన్ అభివృద్ధి కోసం , పార్టీ కార్యకర్తల అండగా వుండే డాంగే వంటి నాయకుడు లేకపోవడం పార్టీకి, డివిజన్లోని కార్యకర్తలకు తీరం లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిసి గౌడ సాధికారత కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పెటేటి రామ్మోహన్, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, టిడిపి నాయకులు మాగంటి నరసింహా చౌదరి, డాక్టర్ సంకె విశ్వనాథం, అబీద్ హుస్సెన్, మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జునయాదవ్, యు.వి. శివాజీ, బిసి నాయకులు పట్నాల హరిబాబు లతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక డంపు పై సిద్దిపేట టాస్కోర్స్ పోలీసుల కొరడా:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



అక్రమంగా డంపు చేసిన 30 టన్నుల ఇసుకను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, త్రీ టౌన్ పోలీసులు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామ శివారులో రేగులపల్లి పద్మా రెడ్డి తన వ్యవసాయ పొలం వద్ద నిందితుడు దండుగుగుల కనకయ్య గ్రామం అంకిరెడ్డిపల్లి అతను ఎలాంటి ప్రభుత్వ అనుమతి అక్రమంగా ఇసుక డంపు చేసినారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, త్రీ టౌన్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఇసుక డంపులను, స్వాధీనపరుచుకున్నారు.
త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.
ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు..సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ముగ్గురు వ్యక్తులకు ఏడు రోజుల జైలు శిక్ష తొమ్మిది మందికి జరిమానా

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కోహెడ పోలీస్ స్టేషన్ జైలు శిక్ష వ్యక్తుల వివరాలుబోనాల సురేష్ గ్రామం శనిగరం, గట్టు బాబు గ్రామం రామచంద్రాపూర్,చేప్యాల సంపత్ గ్రామం చెంచల్చెరువుపల్లి, కోహెడ ఎస్ఐ అభిలాష్ వివరాలు తెలియపరుస్తూ 3-03-2024 రోజున పై వారిని కోర్టులో హాజరు పరచగా హుస్నాబాద్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ కృష్ణ తేజ డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ముగ్గురు వ్యక్తులకు ఏడు రోజుల జైలు శిక్ష, తొమ్మిది మందికి జరిమానా విధించారు
కోర్ట్ కానిస్టేబుల్ సంజీవ్ ను అబినందించారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్తు....కృష్ణకుమారి.... విద్యార్థినిలకు పరీక్ష అట్టలు పంపిణీ...

**డుంబ్రిగుడ ఉదయం న్యూస్ ):**



విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కె. కృష్ణకుమారి అన్నారు. మండల కేంద్రం లో గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థినిలకు పరీక్ష అట్టాలు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యాపై దృష్టి పెట్టి మంచి మార్కులతో ఉత్తీర్ణత అవ్వాలని ఆమె విద్యార్థులకు ఆకాంక్షించారు. ప్రతి ఒక్క విద్యార్థిని నేటి సమాజంలో గుర్తింపు పొందాలన్న కేవలం విద్యాతోనే అవుతుందన్నారు. నేటి సమాజంలో బాలికలు ఉన్నత చదువులు చదివి సమాజానికి ఆదర్శం కావాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



ప్రతి ఒక్క విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి అని రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం తిరుపతి ఎస్వీ క్యాంపస్ స్కూల్ నందు నిర్వహించిన జాతీయ సైన్స్ డే ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాల వద్ద చేరుకున్న దివాకర్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. పాఠశాల సిబ్బంది అధ్యాపకులు డాలర్స్ దివాకర్ రెడ్డినీ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ నేపద్యంలో ఆయన సైన్స్ డే లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు, ప్రతి ఒక్క విద్యార్థి సైంటిఫిక్ టెంపర్ ను అలవాటు చేసుకోవాలని అన్నారు., ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కలవటాల గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సు బోల్తా పడి 20 మందికి గాయాలు...

**కొలిమిగుండ్ల, మార్చి 4, (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండలంలోని కలవటాల గ్రామ సమీపంలో మంగళవారం నాడు జమ్మలమడుగు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 20 మందికి గాయాలు కాగా చికిత్స కోసం కొలిమిగుండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడ్డ వారిని మెరుగైన వైద్యం కోసం తాడిపత్రి అనంతపురం ఆస్పత్రులకు అంబులెన్స్ లో తరలించారు. బస్సు డ్రైవర్ సెల్ ఫోన్ లో మాట్లాడుతూ అతివేగంగా వెళ్లడం వల్లే బస్సు బోల్తా పడినట్లు గాయపడ్డ బాధితులు తెలిపారు. విషయం తెలుసుకున్న కొలిమిగుండ్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# గ్రామంలో పొలంపిలుస్తొంది

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈ రోజు చాగలమర్రి మండలంలోని పెద్దవంగలి గ్రామంలో పొలంపిలుస్తొంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారు మాట్లాడుతూ వరి, సజ్జ పంటలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. అదే విధంగా సమగ్ర పంటల యాజమాన్యంలో భాగంగా రైతులు పంట కోత అనంతరం పంట అవశేషాలను కాల్చకుండ నేలలో టిల్లర్ తో కలియదున్నాలని దీని వలన భూమి గుల్లబారి సేంద్రియ కర్బనం అందుబాటులోకి వచ్చినని తెలిపారు. సేంద్రియ కర్బనం ద్వారా ఇతర పోషకాలు భూమి నుండి మొక్క తీసుకోను శాతం అధికమగును. కేవలం రసాయనిక ఎరువులు పైన ఆధారపడకుండా జీవన ఎరువులు, పచ్చి రొట్ట ఎరువులు వాడకం ద్వారా సమగ్ర ఎరువుల యాజమన్య పద్ధతులు పాటించాలని తెలిపారు. తద్వారా పెట్టుబడి తగ్గడమే కాకుండా నేల అరోగ్యం కాపాడవచ్చునని తెలిపారు. తదుపరి హరిక్రిష్ణ అను రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను తను పాటించు సాగు పద్ధతులు,అనుభవాలను రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ రేషన్ కోటా పెంచండి:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

తెలంగాణ రేషన్ కోటా పెంచండి కేంద్రానికి సీఎం విజ్ఞప్తి

తెలంగాణ కొత్త రేషన్ కార్డుల జారీ నేపథ్యంలో అవసరమైన కోటా పెంచాలని సీఎం రేవంత్ కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి ఉత్తమ్, సీఎం.. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ అయ్యారు. 2014-15కి గాను సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేశారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యం బకాయిలు రూ.343.27 కోట్లు విడుదల, సిఎంఆర్ డెలివరీ గడువును పొడిగించాలని కోరారు.





# ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులు ఫిక్స్

## చంద్రబాబుకు పవన్ కీలక సూచన.!నాగబాబుకు ఖాయంఇప్పటికే

అమరావతి, ఉదయం న్యూస్



జనసేనకు ఒక ఎమ్మెల్సీ పదవి ఖాయం అని తేలిపోయింది మెగా బ్రదర్ నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం అనివార్యం. కొద్ది నెలల కిందట నాగబాబును ఏపీ క్యాబినెట్లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అయితే నాగబాబు ఏ సభల్లోనూ సభ్యుడు కాదు. అందుకే ఎమ్మెల్సీగా చేసి తరువాత మంత్రివర్గంలోకి తీసుకోవాలి. అందుకే జనసేనకు ఒక ఎమ్మెల్సీ స్థానం ఇస్తే మాత్రం అది నాగబాబు కు మాత్రమే. అయితే జనసేనకు మరో ఎమ్మెల్సీ స్థానం ఇచ్చే అవకాశం ఉన్నట్లు కూడా ప్రచారం నడుస్తోంది.

బిజెపిలో ఆయనకు చాన్స్:

మరోవైపు బిజెపి సైతం ఒక పదవి కోరుతోంది. ఆ పార్టీ నుంచి ఉత్తరాంధ్రకు చెందిన పివిఎన్ మాధవ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇంకోవైపు విష్ణువర్దన్ రెడ్డి తో పాటు సోము వీర్రాజు లాంటి నేతలు ఎమ్మెల్సీ పదవిని కోరుతున్నారు. కానీ టిడిపి తో సమన్వయం చేసుకునే వారికి అవకాశం కల్పించనున్నారు. అప్పట్లో సోము వీర్రాజు టిడిపి తో పొత్తును వ్యతిరేకించారు. అందుకే ఆయనకు అవకాశం ఉండదని తెలుస్తోంది ఇప్పటికే పట్టభద్రుల ఎమ్మెల్సీగా పనిచేసిన అనుభవం ఉన్న పివిఎన్ మాధవ్ వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం నడుస్తోంది.టిడిపిలో ఆశావహులు:ఇంకోవైపు తెలుగుదేశం పార్టీలో, ఆశావహులు అధికంగా ఉన్నారు. పొత్తులో భాగంగా సీట్లు త్యాగం చేసిన వారు ఉన్నారు. అటువంటి వారిలో పిఠాపురం వర్మ, దేవినేని ఉమా వంటి నేతలు ఉన్నారు. పవన్ గెలుపు కోసం వర్మ పనిచేశారు. కానీ ఇటీవల పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. అది ఆయనకు మైనస్ గా మారింది. మరోవైపు వంగవీటి రాధాకృష్ణ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇంకోవైపు బీద రవిచంద్ర యాదవ్, పైలా ప్రసాద్ సైతం ఎమ్మెల్సీ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దాదాపు గంట పాటు సమావేశం అయిన ఆ ఇద్దరు నేతలు ఎమ్మెల్సీ పదవుల విషయంలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

# వ్యవసాయ రంగం, రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి బాధ్యత లేదు .. బాధ లేదు

ఉదయం న్యూస్ వనపర్తి



ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు ఏ కారణం చేత మరణించినా రూ.5 లక్షల పరిహారం అందించే పథకం రైతుబీమా .. రైతు చనిపోయిన ఏడు వనిదినాలలో రైతు కుటుంబానికి పరిహారం అందేదిప్రపంచంలోనే అత్యుత్తమ పథకాలలో ఒకటి రైతుబీమా, రైతుబంధు అని యూఎన్ఓ కు చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ సంస్థ ప్రకటించిందిరైతుబీమా పథకం ప్రవేశపెట్టిన తరువాత డిసెంబర్ 4, 2023 బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే వరకు రాష్ట్రంలో 1,18,197 మంది రైతులు మరణించగా రూ.5,909.85 కోట్లు ఆ రైతు కుటుంబాలకు పరిహారంగా అందించడం జరిగింది

రైతుబీమా పథకం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.6122.65 కోట్లు ఎల్ఐసీ కి ప్రీమియంగా చెల్లించిందిఏడాదికి రూ.1500 కోట్లకు గాను రెండో విడత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.750 కోట్ల ప్రీమియం చెల్లించని కారణంగా ఏడు వేల పై చిలుకు కుటుంబాల పరిహారం పెండింగులో ఉన్నాయి440కి పైగా రైతులు 15 నెలల రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారుకరంటు రాదు, నీళ్లు రావు, రైతుబంధు రాదు, రైతుభీమా ప్రీమియం చెల్లించరు .. మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమిస్తున్నది ?కాంగ్రెస్ అభయహస్తంలో వ్యవసాయానికి రూ.3 లక్షల వడ్డీ లేని రుణం అన్నారు. 24 గంటల కరంటు అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ మొదలే పెట్టలేదు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఖాళీలను భర్తీ చేయలేదు. అసైన్డ్ పోడు భూములకు పట్టాభూములతో సమానంగా పరిహారం అని దాని ఊసెత్తడం లేదుప్రభుత్వ భూములను కుదువపెట్టి రైతుభరోసా కోసం అని రూ.10 వేల కోట్లు తెచ్చి రెండు నెలలు అవుతుంది .. మూడెకరాల వరకు రైతులకు కూడా రైతుభరోసా నిధులు పడలేదు మూడెకరాల వరకు రైతుభరోసా ఇచ్చామని వ్యవసాయ మంత్రి చెబుతుంటే .. మూడెకరాల వరకు రైతులకు డబ్బులు వేయాలని ఉప ముఖ్యమంత్రి చెబుతున్నారుపది వేల కోట్లు తెచ్చిన ప్రభుత్వానికి రూ.750 కోట్లు రైతుభీమా ప్రీమియం చెల్లించడానికి ప్రభుత్వానికి ఎందుకు మనసు రావడం లేదు ?ఇది రైతు అనుకూల ప్రభుత్వమా ? రైతుబీమాను ప్రభుత్వం నీరు గార్చే ప్రయత్నం చేస్తుందిరైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే సాగునీళ్లు లేక, కరంటు లేక రైతుల పొలాలు ఎందుతున్నాయి .. పశువులకు మేతగా మారుతున్నాయిరాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు సతమతం అవుతున్నారు యాసంగి సీజన్ మొదలయ్యే సమయానికి దాని మీద సమీక్ష చేయడంలో ప్రభుత్వం విఫలమయిందిరాష్ట్ర ప్రభుత్వ అన్ని వైఫల్యాలకు కారణం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటుందిరైతులు పంటలు వేసుకున్న తర్వాత రైతు కమీషన్ చైర్మన్ కోదండరెడ్డితో రైతులు పంటలు వేసుకోవద్దు అని చెప్పించారు ఆ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖా మంత్రి చెప్పకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తో సాగునీళ్లకు కొరత లేదని చెప్పించారుమరి నీటికి, కరంటుకు సమస్య లేకుంటే రైతులు దేనికి ఆందోళన చెందుతున్నట్లు ?ప్రభుత్వం సాగునీటి మీద సమీక్ష ఎందుకు చేయలేదు ? ఇరిగేషన్, వ్యవసాయ, విద్యుత్ శాఖా మంత్రులు ధైర్యం ఉంటే పంటలు ఎండుతున్న రైతుల పొలాల వద్దకు వెళ్లి రైతులను కలవాలి రాష్ట్రంలో ఎక్కడా పంటలు ఎండడం లేదని ధైర్యం ఉంటే ప్రభుత్వం ప్రకటించాలికష్టపడి సాగు చేసే రైతులు తమ పంటలను ఊరికెనే పశువులకు వదిలేస్తారా ?రోజూ అబద్దాలతో కూడిన రాజకీయాలు చేయడం తప్ప ప్రభుత్వానిక ఏమీ పట్టడం లేదురాష్ట్ర జనాభాలో 50 నుండి 60 శాతం ఉండే రైతులు, రైతుకూలీలు, దాని అనుబంధ రకాల ప్రజలు జీవించే వ్యవసాయరంగం గురించి పట్టించుకోకుంటే ఈ ప్రభుత్వం దేని గురించి పట్టించుకుంటుంది ?రాష్ట్రంలో పుష్కలంగా నీళ్లు, వర్షాలు ఉన్నా దానిని నిర్వహించడంలో ప్రభుత్వం విఫలమైందికరంటు, సాగునీటి కష్టాల కారణంగా రైతుభరోసా ఇవ్వని కారణంగా రైతులు రాష్ట్రంలో ఆందోళనలో ఉన్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

మంత్రులు రైతుల వద్దకు వెళ్లి భరోసా కల్పించాలి .. ఆత్మహత్యలు చేసుకోవద్దని ధైర్యం కల్పించాలితుంగతుర్తి, సూర్యాపేటలకు 300 కిలోమీటర్ల దూరం కాళేశ్వరం నీళ్లను తీసుకువచ్చి బీఆర్ఎస్ హయాంలో పంటలు పండించారుగోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందివ్యవసాయరంగాన్ని ఎంతో బాధ్యతతో కేసీఆర్ పాలనలో ముందుకు తీసుకెళ్లాంరైతాంగం బాధలను దిగమింగాలి కానీ ఆత్మహత్యలకు పాల్పడవద్దని వేడుకుంటున్నాం .. మిమ్మల్ని మీరు శిక్షించుకోవద్దని ముకుళిత హస్తాలతో కోరుతున్నాం .. ప్రాధేయపడుతున్నాం .. వేచి ఉండండి .. సమయం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వాన్ని శిక్షించండి ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల, వ్యవసాయం పట్ల బాధ్యత లేదు .. బాధ లేదు రైతు, వ్యవసాయ అనుకూల విధానాలు, పథకాల అమల్లో కాంగ్రెస్ విఫలంవరంగల్ డిక్లరేషన్ అమలు చేస్తామని రాహుల్ సమక్షంలో ప్రకటించిన కాంగ్రెస్ దానిని అమలు చేయకుండా మోసం చేస్తుంది తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, హాజరైన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్.

# మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

ఉదయం న్యూస్ వనపర్తి



ఫిబ్రవరి 26వ తేదీ శివరాత్రి రోజున కల్వకుర్తి మండలం జయప్రకాష్ నగర్ తాండ %ాజ% గురుకులంలో ఇంటర్మీడియట్ 2వ సంవత్సరంలో విద్యనుపేసించే గోపాల్పేట మండలం మున్ననూరు గ్రామానికి చెందిన ఓమేష్ కోనేరులో మునిగి చనిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం మున్ననూరు గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు విద్యార్థి తల్లిదండ్రులైన రాములు, లక్ష్మిలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు నలుగురు సంతానంలో మూడోవాడైన ఓమేష్ చదువులో మంచి ఉషారుగా ఉండేవాడని శివరాత్రి రోజున వెల్దండ మండలంలోని ప్రసిద్ధ ఆలయమైన అంబా రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు వెళ్లి కోనేరులో స్నానం చేస్తూ మునిగి మృతి చెందాడని తల్లిదండ్రులు వివరించారు ఈ సందర్భంగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ పరామర్శలో గోపాల్పేటకాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ సత్యశీల రెడ్డి, గ్రామ నాయకులు సత్యం, ధిరమల్లు, రాజు, రాములు, గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వ్యాధులు ప్రబలకుండా గాలికుంటు టీకాలు వేయించుకోండి

## పశు వైద్యులు డాక్టర్ ఉమామహేశ్వరి

కౌతాళ ఉదయం న్యూస్:



పాడి పశువులు ఉన్న రైతు వ్యాధులు ప్రబలకుండా గాలికుంటు టీకాలు వేయించుకోని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యులు డాక్టర్ ఉమామహేశ్వరి తెలిపారు. మంగళవారం బాధినేహాల్ గ్రామంలో పశు వైద్య సిబ్బంది అటెండర్ ఈరన్న, ఏ హెచ్ ఏ నరసింహులు నరహరి లావణ్య. రహీమ్ బాషా గాలికుంటు టీకాలు వేశారు. గ్రామంలో నూరు నుంచి 150 వరకు పశువులకు టీకాలు వేశామని ఇంకా ఎవరైనా వేయించుకొని రైతులు ఉంటే హాస్పిటల్ కి వచ్చి వేసుకోవాలని కోరారు. పాడి పశువుల ముందస్తు జాగ్రతలు తీసుకుంటే పశువుల ఆరోగ్యంగా ఉంటాయని రైతులకు సూచించారు గాలికొంటూ వ్యాధులు సోకిన పశువుల చాలా జ్వరంతో నోటి పుండ్లతో కాళ్లకు పుండ్లతో బాధపడుతూ ఉంటాయని అలా కాకుండా ముందస్తు టీకాలు వేయించుకుంటే వ్యాధి ప్రబల కుండా ఉంటుందని సూచించారు.

## ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

తుగ్గలి:ఉదయం న్యూస్:



ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నూతన మండల కమిటీను మంగళవారం రోజున ఎన్నుకున్నారు. పెండేకల్లు ఆర్ఎస్ సిపిఐ గ్రామ కార్యదర్శి సురారెడ్డి అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కమిటీ ఎన్నిక కొరకు ముఖ్య అతిధులుగా కవులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సిపిఐ సీనియర్ నాయకులు నర్సిందు, రాంపల్లి లాలన్న లు హాజరయ్యారు. తుగ్గలి మండల కౌలు రైతు సంఘం కమిటీ అధ్యక్షులుగా రాంపల్లి తలారి రంగన్న,ఉపాధ్యక్షులుగా పెండేకల్లు నాగరాజు,కమిటీ కార్యదర్శిగా మాబు పీరా, సహాయ కార్యదర్శిగా టైలర్ లాలన్న లను ఎన్నుకున్నారు.మండల నూతన కమిటీ సభ్యులుగా ప్రతాప్, రంగడు,నర్సిందు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సభ్యులుగా తమను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేసి,సంఘం అభివృద్ధి కొరకు మరియు రైతుల సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జీవోల అమలుకై విజయవాడలో జరుగు ధర్నాను విజయవంతం చేయండి

## సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు.

తుగ్గలి:ఉదయం న్యూస్:



రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చలలో కుదిరిన ఒప్పందాల జీవోల అమలుకై మార్చి 6న విజయవాడలో జరుగు మహా ధర్నాను విజయవంతం చేయాలని తుగ్గలి మండల సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు తెలియజేశారు. మంగళవారం రోజున మండల పరిధిలోని గల తుగ్గలి మరియు పగిడిరాయి ప్రాథమిక వైద్యశాల యందు ఆశా కార్యకర్తలు మరియు మహిళలతో సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవోలను వెంటనే అమలులోకి తీసుకురావాలని ఆయన తెలియజేశారు.ఆశా వర్కర్ల కనీస వేతనం 26,000 ఇవ్వాలని,ఎన్సిడి సర్వేలు రద్దు చేయాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను ఆశాలుగా మార్పు చేయాలని,ఏ కారణంతో మరణించిన పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, పదవి విరమణ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని,62 సంవత్సరాల రిటైర్మెంట్ జీవోను వర్తింపచేయాలని,ఒక వెయ్యి జనాభాకు ఒక ఆశా వర్కర్ ను కేటాయించాలని, కోవిడ్ నందు చనిపోయిన ఆశ వర్కర్లకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించి ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పరిసరాల్లో పార్కులు అభివృద్ధి చేయాలి: భట్టి విక్రమార్క

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం



హైదరాబాద్ పరిసరాల్లో పార్కులు అభివృద్ధి చేయాలి భట్టి విక్రమార్క

తెలంగాణ రాష్ట్ర శాఖల బడ్జెట్ ప్రతిపాదనలపై డిప్యూటీ సీఎం భట్టి భట్టి విక్రమార్క మంగళవారం సమీక్ష నిర్వహించారు. దేవదాయ, అటవీ, పర్యావరణ శాఖల ప్రతిపాదనలపై సమీక్షించారు. మేడారం జాతర, గోదావరి పుష్కరాలకు ఇప్పటినుంచే ప్రణాళిక ఉండాలని తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా పులుల అభయారణ్యాలను తీర్చిదిద్దాలని సూచించారు హైదరాబాద్ పరిసరాల్లో పార్కులు అభివృద్ధి చేయాలని భట్టి అధికారులను ఆదేశించారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# అభివృద్ధి పై చర్చకు సిద్ధమా - ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి**

**అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు**



వనపర్తి నియోజకవర్గం అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి సవాల్ విసిరారు.వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లో గత తొమ్మిదిన్నర ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం జరిగిన అభివృద్ధి,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి కి సవాల్ విసిరారు.వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి పై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించ్చవద్దని హితవు పలికారు.నిన్న రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటన లో భాగంగా ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా స్కూల్లో కు మాజీ ఎమ్మెల్యే జయరాములు పేరు వనపర్తి జిల్లా కేంద్రంలోని 500 పడకల ఆసుపత్రికి మాజీ ఎమ్మెల్యే బాలకృష్ణయ్య పేరును పెట్టేందుకు ప్రభుత్వాన్ని ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారుబహిరంగ సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,అభిమానులు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. వనపర్తికి మంజూరైన బైపాస్ రోడ్డు పనుల కొనసాగింపు,జే ఎన్ టి యు ఇంజనీరింగ్ కళాశాల,ఎస్సీ ఎస్టీ బీసీ గురుకులాల సొంత భవనాల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు గాను మరో వెయ్యి కోట్ల నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించామని ఆయన పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 50.5% మెజారిటీ తో ఎంపీపీగా ఉన్నతలను ఎమ్మెల్యేగా ప్రమోట్ చేశారని,అందుకు నియోజకవర్గ ప్రజలకు పెద్ద పాలేరుగా పనిచేయటానికి సిద్ధమై రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు.మాజీ మంత్రి హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెడికల్ కళాశాల మంజూరైన జీవో కాపీని చూపిస్తూ తమ ప్రభుత్వం లో మంజూరైన పనులను తాము చేసామని చెప్పేందుకు ప్రయత్నించడం విడ్డూరంగా ఉందన్నారు.నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన పనులలో 500 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారని చెప్పారు.గత ప్రభుత్వం లో మంజూరైన పనులకు తాము శంకుస్థాపన చేయలేదన్నారు.అభివృద్ధి ముసుగులో అవినీతికి పాల్పడ్డ చరిత్ర మీదని విమర్శించారు.తాను ఎమ్మెల్యేగా అయిన మొదటి రోజు నుంచి ఈనాటి వరకు ఎటువంటి అవినీతికి తాను చేసిన తనకు చెప్పాలని అన్నారు.60 ఏండ్ల రాజకీయ,పరిపాలన అనుభవం గల కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి ఎలా చేయాలన్న అనుభవం ఉందన్నారు.ఈ మీడియా లో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణ బాబు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ మాజీ ఎంపీపీ పిచ్చారెడ్డి పెబ్బేర్ కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్ వనపర్తి యూత్ ఆదిత్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కొండపోచమ్మ తల్లి దర్శనానికి వచ్చిన సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కొము రవెల్లి టెంపుల్ గెస్ట్ హౌస్ వద్ద మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందజేశారు తదనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన గవర్నర్. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసిపి సతీష్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, ఆర్ఎస్ఐ రోహిత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కన్వెన్షన్ సెంటర్ సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



జిల్లా కలెక్టర్ మనుచౌదరి పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఇరువురు కలసి పొన్నాల గ్రామ శివారు నూతనంగా నిర్మించిన పెట్రోల్ పంపును సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నూతన పెట్రోల్ పంపు నిర్మాణం జరిగిన తీరు గురించి కలెక్టర్ వివరించారు. త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ కన్వెన్షన్ సెంటర్ అద్భుతంగా ఆహ్లాదకరంగా విశాలమైన ప్రదేశంలో నిర్మించడం జరిగింది విశాలమైన పార్కింగ్ ఉందని అద్భుతంగా ఉందని కొనియాడారు. పోలీస్ కన్వెన్షన్ సెంటర్ వివరాలను పోలీస్ కమిషనర్ మేడం కలెక్టర్ గారికి వివరించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాబు టైలరింగ్ ఐడియా అదిరింది.

**బద్వేలు నియోజకవర్గ కూటమి నాయకులు**

**సూర్యనారాయణ రెడ్డి నందగోపాల్ రెడ్డి వెంగళరెడ్డి రామచంద్రారెడ్డి బిగ్ బాస్**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**







ఏపీలో కూటమి అధికారం చేపట్టిన తర్వాత ఈ నెల 8న తొలి మహిళా దినోత్సవం జరుగుతోంది. మహిళల అభ్యున్నతి కోసం నిత్యం ఏదో ఒక కొత్త పథకానికి రూపకల్పన చేస్తున్న టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు%ొ% ఈ దఫా సరిగ్గా ప్రపంచ మహిళా దినోత్సవం నాడే%ొ% వారికి ఓ అదిరిపోయే గిఫ్ట్ ను అందించేందుకు సిద్ధపడ్డారని బద్వేలు నియోజకవర్గ కూటమి నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి బోవిల్ల నందగోపాల్ రెడ్డి గుర్రంపాటి వెంగళరెడ్డి బిజీ వేముల రామచంద్రారెడ్డి బిగ్ బాస్ తెలిపారు ఈ మేరకు ఇప్పటికే చంద్రబాబు నుంచి ఆదేశాలు జారీ కాగా%ొ% దాదాపుగా లక్ష మందికి పైగా మహిళలకు ఈ గిఫ్ట్ ను అందించేందుకు అధికార యంత్రాంగం కార్యరంగాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారుమహిళలను ఆర్థికంగా స్వయం సమృద్ధం చేసే దిశగా ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలను చేపట్టిన చంద్రబాబు%ొ% ఈ దఫా టైలరింగ్ లో వారికి శిక్షణ ఇచ్చేందుకు భారీ ప్రణాళికను రచించారు. ఈ నెల 8న ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మొదలు కానున్న ఈ టైలరింగ్ శిక్షణలో ఏకంగా 1,02,832 మంది మహిళలు పాలుపంచుకోనున్నారు. శిక్షణ తర్వాత టైలరింగ్ లో సదరు మహిళలు ఆర్థికార్జనకు అవసరమైన ఇతరత్రా చేయూతను కూడా బాబు సర్కారు అందించనుంది. వెరసి ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని లక్ష మందికి పైగా మహిళలకు లబ్ధి చేకూరనుంది.
90 రోజుల పాటు జరగనున్న టైలరింగ్ శిక్షణా కార్యక్రమాలకు బీసీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు (ఈబీఎస్), కాపు సామాజిక వర్గాలకు చెందిన మహిళలు అర్హులుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ శిక్షణకు అవసరమైన నిధులను బీసీ, ఈబీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారానే సమకూరుస్తారు. ఇక ఈ శిక్షణ కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆయా వర్గాలకు చెందిన మహిళలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు కానున్న ఈ శిక్షణా కేంద్రాల్లో 70 శాతం హాజరు ఉన్న మహిళలకు మాత్రమే ఉచితంగా కుట్టు మిషన్లను ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని వారు గుర్తు చేశారు

# ఒత్తిడి వద్దే వద్దు..? పది ని జయించండి:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ కార్యదర్శి వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్ న్యూస్**

నూతన సిబిఎస్‌సి సిలబస్‌తో పదో తరగతి పరీక్షలు మొదటి సారిగా మన రాష్ట్రంలో ఈనెల 17 నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల సమయంలో సాధారణంగా విద్యార్థులు ఒత్తిడికి గురవుతుంటారు. ఇది ఏమాత్రం సరికాదు. ప్రశాంతంగా ఉండాలి ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉండాలి. తద్వారానే పరీక్షల్లో మంచిగా పరీక్షలు రాసి తద్వారా మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుంది. ఏడాదిపాటు చదివిన అంశాలే కాబట్టి అన్ని ప్రతిరోజూ అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పాఠాలను చదువుకుంటూ వెళ్లటం ఉత్తమం. తద్వారా గతంలో చదివిన విషయాలను మళ్లీ ఒకసారి గమనంలోకి తెచుకోవటానికి అవకాశం ఉంటుంది. అందువల్ల పిల్లలాలూ ఎవ్వరూ ఒత్తిడికి గురికావద్దు. ప్రణాళికాబద్ధంగా కషిచేస్తే మంచి మార్కులతో విజయం సాధించటం సులభమే అవుతుంది. ఏడాదిలో కష్టపడి చదివింది ఎలాంటి తప్పిదాలకు తావీయకుండా 3.15 గంటల సమయంలో పిఎస్, ఎన్ఎస్ పరీక్షలు 2 గంటలు మాత్రమ, పరీక్షల్లో సమర్థవంతంగా రాయగలిగినప్పుడే చక్కని ఫలితం చేజిక్కుతుంది. చిన్న తప్పిదాల కారణంగా ప్రతిభావంతులు సైతం ట్రిపుల్ఐటీల్లో ప్రవేశం కోల్పోతుంటారు.



జవాబులు ఇలా రాయాలి:
ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలు విద్యార్థుల పరిశీలన, విశ్లేషణ, అవగాహన శక్తిని వెలికితీసేలా ఉంటాయి. అందుకే ప్రశ్నాపత్రాన్ని చదవడానికే పావుగంట సమయం ఇచ్చారు. సుమారు 75శాతం మంది ప్రశ్నాపత్రాన్ని తీసుకున్న 5 నిమిషాల్లోనే జవాబులు రాయటం మొదలెడుతున్నారు. ఇది సరికాదు. ముందుగా ప్రశ్నలను బాగా చదవాకే సమాధానాలు రాయటం ప్రారంభించాలి. సమాధాన పత్రాలతో కూడిన బుక్‌లెట్ ఇవ్వగానే ముందుగా ప్రతి పేజీకి ఎడమవైపు 2-2.5సెంటీమీటర్లు ఉండేలా మార్జిన్ వదలాలి.
తెలుగులో మూడు భాగాలుంటాయి. మొదటి భాగంలో 32 మార్కులు సులభంగా సాధించొచ్చు. వీటిలో పరిచిత పద్యాలు 21 ఉన్నాయి. వీటిలో 8 సాధన చేస్తే మంచి మార్కులు సాధించొచ్చు. పద్య భాగంలో కవి పరిచయం, గద్యంలో ప్రక్రియలు, లేఖ, కరపత్రం అంశాలు, ఛందస్సులో వృత్తపద్యాలపై ప్రశ్నలొస్తాయి. మారీచుడు, కైక, విశ్వామిత్రుడు, సుగ్రీవుడు, దశరథుడు వంటి అంశాలతోపాటు రామాయణం ప్రాశస్త్యం, తదితర అంశాలపై పట్టుసాధిస్తే మంచి మార్కులు సాధించొచ్చు.
హిందీ సబ్జెక్ట్‌లో తొలుత ప్రశ్నావళిని అవగాహన చేసుకొని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. సెక్షన్-1లో 12 ప్రశ్నలు వ్యాకరణానికి సంబంధించినవి ఉంటాయి. పేరాగ్రాఫ్ పాసేజ్ చక్కగా చదివి జవాబులు రాయాలి. 13,14,15,16 ప్రశ్నల్లో కీలక పదాన్ని గుర్తించి సమాధానాన్ని తేలికగా వెదికి జవాబు రాయాలి. 17 ప్రశ్న కబీర్, మైథిలి, శరణగుప్తలో కవి పరిచయం వస్తుంది. 19వ ప్రశ్న సాఖీ పాఠంలోని 4 దోహాలలో ఒకటి తప్పనిసరిగా వస్తుంది. వీటిని జాగ్రత్త చదవడం ద్వారా మంచి మార్కులు పొందొచ్చు.
ఇంగ్లీషు ప్రశ్నాపత్రంలో మొత్తం మూడుసెక్షన్లు ఉంటాయి. ప్రశ్నా పత్రంలోని ప్రశ్నలు క్షుణ్ణంగా చదివి జవాబులు రాయాలి. కాంప్రహెన్షన్ ప్యాసేజ్‌లో ప్రశ్నలకు ఇచ్చిన టెక్ట్సులోనే సమాధానాలు ఉంటాయి. దీంతో సులభంగానే 30 మార్కులు సాధించొచ్చు. సెక్షన్ బిలో గ్రామర్ అండ్ ఒకాబులరీలో యాక్టివ్ వాయిస్, ప్యాసివ్ వాయిస్, ప్రిపోజిషన్స్, డిక్షనరీ ఎంట్రీ, స్పెల్లింగ్ టెస్ట్, సిఫిక్స్-ప్రిఫిక్స్ వంటివి తేలికగా జవాబులు రాయొచ్చు. సెక్షన్ సిలో క్రియేటివ్ ఎక్స్‌ప్రెషన్ సొంతంగా రాయడం ద్వారా మంచి మార్కులు సాధించొచ్చు. సమాధానాలన్నీ ఒకేచోట క్రోనాజికల్ ఆర్డర్‌లో రాయాలి
గణితశాస్త్రంలో మార్కుల సాధన సులభం. సంభావ్యత బహుపదులు, వాస్తవ సంఖ్యలు, నిరూపక రేఖాగణితం అధ్యాయాలపై ప్రత్యేక ప్రాక్టీసు చేయాలి. నిరూపక జామితి పాఠ్యాంశం నుంచి సెక్షన్ నాలుగు లేదా ఎనిమిది మార్కులకు, సాంఖ్యకశాస్త్రంలోని మీన్, మోడ్, మీడియన్‌లపై తప్పనిసరిగా ప్రశ్న ఉంటుంది. గ్రాఫ్‌పై సాధన చేస్తే మంచి మార్కులు సాధించొచ్చు.
భౌతిక రసాయన శాస్త్రంలో 50/50 మార్కులు సాధించొచ్చు. ఎస్సీఆర్టీ వారు అందించిన స్టడీమెటీరియల్‌ను సాధన చేయడం ద్వారా మంచి మార్కులు పొందొచ్చు. లోహాలు, అలోహాలు పాఠం నుంచి ప్రయోగం నేర్చుకుంటే సులభంగా ఎనిమిది మార్కులు పొందొచ్చు. మయోపియా, హైపర్ మెట్రోపియా దృష్టి లోపాలు, వాటిని సవరించే విధానం నేర్చుకోవాలి. ఇంద్రధనుస్సు ఏర్పడే విధానం కాంతి పరిక్షేపణ వంటి ప్రశ్నలు ప్రశ్నలు బాగా సాధన చేస్తే మంచి మార్కులు వస్తాయి. బొమ్మలు గీసేటపుడు స్పష్టతతో ఉంటే మంచి ఫలితాలు సొంతం చేసుకోవచ్చు. భౌతికశాస్త్రంలోని సమస్యల ప్రాబ్లెమ్స్, లో ప్రమాణాలను రాయడం మరిచిపోరాదు. ఉధాహరణకు సెంటీ మీటరు, గ్రాము, జౌలు, వాట్స్ తదితరాలు. జీవ%ొ

## హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పై ప్రత్యేక ఫొకస్:

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



7 మండలాల్లో వ్యక్తిగత సమస్యలు గ్రామాల సమస్యల పై తక్షణ పరిష్కారానికి చొరవ సమస్యల పరిష్కారానికి క్యాంప్ ఆఫీస్ వేదికగా రోజంతా వినతుల స్వీకరణ.
ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు సేకరించండి.
మండలాల వారికి ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రీవెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్
హుస్నాబాద్ నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా గెలిచిన తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన మార్కు చూపుతున్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుండగా అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఒక రోజు మొత్తం మండలాల వారీగా ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి ఉన్న వ్యక్తిగత సమస్యలు ఆయా గ్రామాలు, మండలాల వారీగా ఉన్న సమస్యల పై హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వినతులు స్వీకరించారు. అక్కడే పలు అంశాలతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మరిన్ని సమస్యల పై పరిష్కారానికి మార్గాలు చూపుతూ తానున్నంటూ భరోసానిచ్చారు.
ప్రధానంగా సమస్యల్లో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చదువుకున్న యువకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. విద్య వైద్యం, ఉపాధి కల్పన, సాగునీరు అందించడమే తమ ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే గతంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ద్వారా 5 వేల మంది నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించారు. దాంతో పాటు వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపారు. వేసవి కాలం ప్రారంభమైందని గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అటు అధికారులకు ఇటు గ్రామశాఖ అధ్యక్షులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న పార్టీ ముఖ్య నేతలకు పలు అంశాల పై సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య అన్న తమ దృష్టికి తీసుకురావాలని తమ కార్యాలయంలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతుందని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని, గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందని త్వరలోనే ఈ ప్రాజెక్టు ల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు.
నియోజకవర్గంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఇంకా గ్రామాల్లో రోడ్లు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. పలు గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీభవనాలు, కమ్యూనిటీ హాల్ లు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మంత్రి వద్దకు తీసుకొచ్చారు.
గ్రామాల్లో పాత కొత్త నేతలు సమన్వయం చేసుకొని పని చేయాలని పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ మంచి అవకాశాలు వస్తాయని సూచించారు. గ్రామాల్లో ప్రజల చేత నేతలు మంచి పేరు తెచ్చుకోవాలని, గ్రామాల్లో పార్టీ మరింత బలోపేతం దిశగా తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అన్ని మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు పని చేయాలని సూచించారు.
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.
మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ అమలు చేస్తున్నామని గ్రామాల్లో ఇవి రాని వారు వెంటనే అధికారుల వద్ద పిర్యాదు చేయాలని సూచించారు. ఇందుకు పార్టీ నేతలు వారికి అండగా ఉండాలన్నారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని ఇంకా ఎవరికైనా రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి కాకపోతే వెంటనే వ్యవసాయ అధికారులను కలిసి వివరాలు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని ఇల్లు లేని వారికే మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని ఎన్నికల కోడ్ అయిపోయిన తరవాత కొత్త రేషన్ కార్డులు వస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే భూమి లేని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల అయ్యాయని ఎవరికైనా భూమిలేని ఉపాధి కూలీలకు డబ్బులు జమ కాకపోతే తెలిపాలని సూచించారు.

# ఇప్పుడు 1 షేరుకు 1 షేరు ఉచితం..

ఫైనాన్స్ సెక్టార్ కి చెందిన స్మాల్ క్యాప్ కేటగిరి స్టాక్ అయిన క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ లిమిటెడ్ కి చెందిన బోర్డు అఫ్ డైరెక్టర్స్ తమ షేర్ హోల్డర్స్ కి 1:1 రేషియోలో



బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలుపడం జరిగింది.

స్మాల్ క్యాప్ కేటగిరి ఫైనాన్స్ సెక్టార్ కంపెనీ క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ లిమిటెడ్ తమ షేర్ హోల్డర్లకి ఆఫర్ ప్రకటించింది. ఇటీవలే సమావేశమైన కంపెనీ బోర్డు అఫ్ డైరెక్టర్లు బోనస్ షేర్ల జారీ చేసేందుకు ఆమోదం తెలుపారు. ఒక షేరు కలిగి ఉన్న వారికి మరో షేరు ఉచితంగా అందిస్తామని తెలిపారు. మరోవైపు ఈ కంపెనీ స్టాక్ గత ఐదేళ్లలోనే హైరిటర్న్స్ అందించింది. ఏకంగా 1000 శాతానికిపైగా పెరిగింది. ఒక్కసారి లక్ష రూపాయలు పెట్టిన వారికి ఏకంగా రూ.10 లక్షలకుపైగా అందించింది.

కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం 1:1 రేషియోలో బోనస్ షేర్లు అందించేందుకు కంపెనీ బోర్డు సిఫార్స్ చేసింది. దీని అర్థం రికార్డు తేదీ నాటికి రూ. 1 ఫేస్ వ్యాల్యూ గల ఒక ఈక్విటీ షేరు తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్నవారికి రూ. 1 ఫేస్ వ్యాల్యూ గల మరో ఈక్విటీ షేరును బోనస్ రూపంలో ఉచితంగా జారీ చేయనున్నారు. ఇక ఈ బోనస్ షేర్ల జారీకి అర్హులైన షేర్ హోల్డర్లను నిర్ణయించేందుకు అవసరమైన రికార్డు తేదీని త్వరలోనే ప్రకటిస్తామని కంపెనీ తమ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ తెలిపింది. స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్‌లో క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ షేరు ధర 1.98 శాతం లాభంతో రూ. 40.64 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 65.65 వద్ద ఉండగా.. కనిష్ఠ ధర రూ. 32.51 వద్ద ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 9 శాతం నష్టపోయింది. గత నెల రోజుల్లో ఈ షేరు 15 శాతం నష్టపోయింది. గత ఆరు నెలల్లో 6 శాతం నష్టపోయింది. గత ఏడాది కాలంలో ఈ షేరు 15 శాతం నష్టాన్ని మిగిల్చిం ది. అయితే గత ఐదేళ్లలో 1061 శాతం లాభా న్ని తమ వాటాదారులకు అందించింది. దీంతో లక్ష రూపాయల పెట్టుబడి రూ.11.61 లక్షలకు పైగా అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 261.64 కోట్లుగా ఉంది.

# నెల జీతం ఫ్రీగా పొందొచ్చు.. ఫిబ్రవరి 15 వరకే గడువు!

ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఈపీఎఫ్ఓ మరోసారి అవకాశం కల్పించింది. ఈఎల్ఐ స్కీమ్ ద్వారా నెల జీతం ఉచితంగా పొందవచ్చు. ఇందుకు యూఏఎన్ యాక్టివేషన్ గడువును మరోసారి పొడిగించింది. ఫిబ్రవరి 15వ తేదీ వరకే అవకాశం ఉంటుంది. మరి వెంటనే మీ యూఏఎన్ యాక్టివేట్ చేసుకోండి. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహకాలను అర్హులైన వారికి చేర్చేందుకు మరోసారి అవకాశం కల్పించింది. యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ ఖాతాతో ఆధార్ లింక్ సంబంధించిన గడువును మరోసారి పొడిగించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి కేంద్ర ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ (%జుూ×%) ద్వారా కల్పిస్తోన్న ప్రోత్సాహల కోసం సదరు అర్హులైన ఉద్యోగులు తమ యూఏఎన్ యాక్టివ్‌లో ఉంచుకోవాలని కోరింది. యూఏఎన్ యాక్టివేషన్ కోసం మరో అవకాశం ఇచ్చింది. యూఏఎన్ యాక్టివేషన్ గడువును ఫిబ్రవరి 15, 2025 వరకు పొడిగించింది. యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ అకౌంట్ ఆధార్ సీడింగ్ గడువు ఇప్పుడు ఫిబ్రవరి 15 వరకు ఉంటుంది. ఆలోపు యాక్టివేట్ చేసుకున్న వారికి ఈపీఎఫ్ఓ ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా ఆర్థిక సాయం లభిస్తుంది. ఈ స్కీమ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల జీతం ప్రోత్సాహకంగా అందిస్తోంది. ఈ మేరకు గడువు పొడిగిస్తున్నట్లు ఫిబ్రవరి 2, 2025 రోజునే కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఓ సర్క్యులర్ జారీ చేసింది. కంపెనీల యాజమాన్యాలు ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. అర్హులైన వారికి ఈఎల్ఐ బెనిఫిట్స్ లభించేలా యూఏఎన్ యాక్టివేట్ చేసేందుకు కృషి




చేయాలని కోరింది.

ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాన్ని బడ్జెట్ 2024లోనే ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. ఇందులో రెండు కేటగిరీలో ఉంటుంది. స్కీమ్ ఏ ద్వారా కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల శాలరీ ఆర్థిక సాయం అందిస్తారు. స్కీమ్ బీ ద్వారా తయారీ రంగంలోని కంపెనీలు కొత్తగా ఉద్యోగాలు కల్పిస్తే వాటికి ప్రోత్సాహకాలు ఇస్తారు. స్కీమ్ సీ ద్వారా అదనపు ఉద్యోగాలు కల్పించిన కంపెనీలకు ప్రోత్సాహకాలు కల్పిస్తారు.

అవర్ సర్వీసెస్ సెలెక్ట్ చేయాలి. ఆ తర్వాత ఫర్ ఎంప్లాయీస్ ఆప్షన్ ఎంచుకోవాలి. తర్వాత మెంబర్ యూఏఎన్ లేదా ఆన్‌లైన్ సర్వీసెస్ పై క్లిక్ చేయాలి. కొత్త పేజీ వస్తుంది. అందులోని ఇంపార్టెంట్ లింక్స్‌లో యాక్టివేట్ యువర్ యూఏఎన్ పై క్లిక్ చేయాలి. మీ యూఏఎన్, పేరు, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ వంటి వివరాలు ఎంటర్ చేసి క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి గెట్ ఆథరైజేషన్ పిన్ పై క్లిక్ చేయాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కి ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేయాలి. ఐ అగ్రీపై క్లిక్ చేసి వాలిడేట్ ఓటీపీ అండ్ యాక్టివేట్ యూఏఎన్ పై క్లిక్ చేస్తే సరిపోతుంది.



# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్.. ఎయిర్‌టెల్‌లకు లబ్ధి..

గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బ్లూచిప్ కంపెనీల్లో టాప్ ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 1,18,151.75 కోట్లు పెరిగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ భారీగా పుంజుకోగా, టీసీఎస్, ఎస్బీఐ నష్టాలతో ముగిశాయి.




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్‌లో బ్లూచిప్ కంపెనీల్లో ఆరు కార్పొరేట్ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 1,18,151.75 కోట్లు పెరిగింది. వాటిల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ భారీగా లబ్ధి పొందాయి. గత వారం బీఎస్ఈ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 354.23 పాయింట్లు (0.45శాతం), ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 77.8 పాయింట్లు (0.33 శాతం పెరిగాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ భారీగా లబ్ధి పొందాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ నష్టాలతో ముగిశాయి. టీసీఎస్, ఎస్బీఐ, హెచ్‌యూఎల్, ఐటీసీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 1.15 లక్షల కోట్లు కోల్పోయాయి.

హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 32,639.98 కోట్ల వృద్ధితో రూ. 13,25,090.58 కోట్లకు చేరుకుంది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ. 31,003.44 కోట్లు పుంజుకుని రూ. 9,56,205.34 కోట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్ ఎం-క్యాప్ రూ. 29,032.08 కోట్లు పెరిగి రూ. 5,24,312.82 కోట్ల వద్ద ముగిసింది.

ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 21,114.32 కోట్ల వృద్ధితో రూ. 7,90,074.08 కోట్ల వద్ద స్థిర పడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ. 2,977.12 కోట్లు పెరిగి రూ. 17,14,348.66 కోట్ల వద్ద నిలిచింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ. 1,384.81 కోట్లు పుంజుకుని రూ. 8,87,632.56 కోట్ల వద్ద ముగిసింది.

ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 39,474.45 కోట్ల పతనంతో రూ. 5,39,129.60 కోట్లతో సరిపెట్టు కుంది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ. 33,704.89 కోట్లు నష్టపోయి రూ. 5,55,361.14 కోట్లకు పరిమితమైంది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ. 25,926.02 కోట్లు కోల్పోయి రూ. 6,57,789.12 కోట్ల వద్ద నిలిచింది. టీసీఎస్ ఎం-క్యాప్ రూ. 16,064.31 కోట్లు నష్టపోయి రూ. 14,57,854.09 కోట్ల వద్ద ముగిసింది.

గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30లో టాప్-10 సంస్థల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్ నిలిచాయి.

# ఖాతాల్లో దొంగసొమ్ము మార్పిడి ఇకపై కష్టమే

కృత్రిమ మేధ (ఏఐ)ని ఉత్పత్తి, టెక్నాలజీ రంగాల్లోనే కాకుండా బ్యాంకింగ్ కార్యకలాపాల్లోనూ విస్తృతంగా అమలు చేసేందుకు అడుగులు పడుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణే 'మ్యూల్‌హంటర్.ఏఐ' అనే టెక్నాలజీ సాధనం. మనీ మ్యూల్ ఖాతాలను పసిగట్టడం, ఆ ఖాతాల్లోని సొమ్మును జప్తు చేయడం ప్రధాన లక్ష్యంగా దీన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆవిష్కరించింది. ఈ ప్రాజెక్టులో కెనరా బ్యాంకు, బెంగళూరులోని రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌బీఐహెచ్) క్రియాశీలక పాత్ర పోషించాయి. దీనికి సంబంధించిన ప్రయోగాత్మక ప్రాజెక్టును కెనరా బ్యాంకులో నిర్వహించారు. మెరుగైన ఫలితాలు రావడంతో, దీన్ని ఇప్పుడు దాదాపు అన్ని బ్యాంకులు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 5 లక్షలకు పైగా మనీ మ్యూల్ ఖాతాలను గుర్తించి, వాటిల్లో లావాదేవీలను నిలిపివేశారు. ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, కెనరా బ్యాంకు, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకుల్లో ఈ తరహా ఖాతాలను అధికంగా గుర్తించారు. ఈ ఖాతాల్లోని రూ.116 కోట్ల సొమ్మును 'ఫ్రీజ్' చేసినట్లు తెలిపారు. 'మ్యూల్‌హంటర్' తో తక్కువ సమయంలోనే మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని వివరించారు. దొంగతనాలు, మోసాలు చేసి సంపాదించిన సొమ్మును (క్రైమ్ మనీ), వేరొకరి బ్యాంకు ఖాతాల ద్వారా అధికారిక సొమ్ముగా మార్చేందుకు ప్రయత్నించడాన్నే 'మనీ మ్యూల్'గా వ్యవహరిస్తున్నారు. ఎంతోకొంత నగదు తీసుకుని, తమ బ్యాంక్ ఖాతా నిర్వహించేందుకు అపరిచిత వ్యక్తులకు అనుమతి ఇచ్చేవారినే మ్యూల్‌గా పేర్కొంటున్నారు. తమ వలకు చిక్కే ఇలాంటి బ్యాంకు ఖాతాదార్ల కోసం నేరగాళ్లు ప్రయత్నాలు చేస్తుంటారు. ఎంతో కొంత సొమ్ము వస్తుందనే ఆశతో, బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహన లేని వ్యక్తులు, తమ బ్యాంకు ఖాతా వివరాలను ఈ నేరగాళ్లకు అప్పగిస్తారు. ఈ ఖాతాల్లో ఇష్టారాజ్యంగా లావాదేవీలు నిర్వహించి, ఆ తర్వాత అడ్రసు లేకుండా పోవడం నేరస్తుల నైజం. తదుపరి పోలీసుల దర్యాప్తులో సదరు బ్యాంకు ఖాతాదార్లే, తమ ఖాతాల్లో జరిగిన లావాదేవీలకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది. ఇటువంటి ఖాతాలను గుర్తించడం, అందులోని సొమ్మును జప్తు చేయడం ప్రధాన లక్ష్యంగా 'మ్యూల్‌హం టర్.ఏఐ' ని రూపొందించారు. దీని కోసం కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ఈ ఏఐ సాధనం, ప్రత్యేక అల్గోరిథమ్ ఉపయోగించి బ్యాంకు ఖాతాలను జల్లెడ పడుతుంది. ఆయా ఖాతాల్లోని లావాదేవీలను విశ్లేషిస్తుంది. అనుమానా స్పద లావాదేవీలు కనిపించిన వెంటనే, ఆ ఖాతాకు 'రెడ్ ఫ్లాగ్' సూచిస్తుంది. ఖాతా 'సీజ్' అవుతుంది. తదుపరి నేరగాళ్లతో పాటు సంబంధిత ఖాతాదార్లకూ ఇబ్బందులు తప్పవు. ఈ కృత్రిమ మేధను అన్ని బ్యాంకుల్లో వినియోగి ంచాలని ఆర్‌బీఐ ఇటీవల సూచించింది. ఆ మేరకు బ్యాంకులు అప్రమత్తం అయ్యాయి. అందువల్ల మున్ముందు బ్యాంకు ఖాతాల ద్వారా 'క్రైమ్ మనీ' ని తరలించడం, వివిధ బ్యాంకులకు బదిలీ చేయడం, దాన్ని అధికారిక సొమ్ముగా మార్చడం కుదరకపోవచ్చు. దీంతోనే ఆగకుండా కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర అవసరాలకు సైతం వినియోగించడానికి ఆర్‌బీఐ, బ్యాంకులు సన్నాహాలు చేస్తున్నాయి. సైబర్ నేరగాళ్ల వలకు బ్యాంకు ఖాతాదార్లు చిక్కి నష్టపోకుండా నివారించడానికి ఫ్రీ-ఏఐ (ఫ్రేమ్‌వర్క్ ఫర్ రెస్పాన్సిబుల్ అండ్ ఎథికల్ ఎనేబుల్‌మెంట్ ఆఫ్ ఏఐ) అనే కొత్త ప్రాజెక్టును చేపట్టింది. దీని కోసం ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేయడానికి ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటోంది.

# ముస్లింల అడ్డాలో ఆప్‌ను దెబ్బకొట్టి బీజేపీ గెలుపు

ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని మజ్లిస్ పార్టీ దెబ్బకొట్టింది. ముస్లింల అడ్డాలో ఓట్లు చీల్చడంతో అక్కడ బీజేపీ విజయం సాధించింది. ఢిల్లీ ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేసిన మజ్లిస్.. ఏం ప్రభావం చూపకపోయినా ఓట్ల శాతాన్ని మాత్రం చీల్చింది. ముస్తాఫాబాద్, ఓక్లా నియోజకవర్గాల్లో ఎంఐఎం అభ్యర్థులు పోటీ చేయగా.. ఆ స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. ఇందులో మరీ ముఖ్యంగా ముస్లిం ఓటర్లు బాగా ఉండే ముస్తాఫాబాద్ స్థానంలో ఓట్లు చీలిపోవడంతో కాషాయపార్టీ గెలుపొందింది. దేశంలోని వివిధ ఎన్నికల్లో ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తెహాదుల్ ముస్లిమీన్-ఏఐఎంఐఎం పోటీ చేసిన ప్రాంతాల్లో బీజేపీ గెలుస్తుంది అనే వాదన ఉంది.



ఇప్పుడు ఇదే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువు అయింది. ఢిల్లీ ఎన్నికల్లో ముస్తాఫాబాద్, ఓక్లా నియోజకవర్గాల్లో ఎంఐఎం పార్టీ తమ అభ్యర్థులను రంగంలోకి దింపింది. అయితే ఈ రెండు చోట్లా ఆ పార్టీ ఓటమి పాలైంది. అయితే కీలకంగా ఉన్న ముస్తాఫాబాద్ స్థానంలో ఆ పార్టీ ఆప్‌కు పడే ఓట్లను చీల్చిందని.. ఫలితంగా ఆ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి విజయం సాధించారనే వాదన బలంగా తెరపైకి వచ్చింది. అయితే ముస్తాఫాబాద్ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ తరఫున తాహిర్ హుస్సేన్ పోటీ చేశారు. అయితే 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితుడిగా తాహిర్ హుస్సేన్ ఉన్నారు. ఈ కేసులో జైలుకు వెళ్లిన ఆయన.. ఎన్నికల వేళ.. బెయిల్‌పై బయటికి వచ్చి ప్రచారం చేశారు. ఈ నియోజకవర్గంలో ముస్తఫాబాద్ బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్ ఘన విజయం సాధించారు. ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి ఆదిల్ అహ్మద్ ఖాన్‌పై 17,578 ఓట్ల తేడాతో మోహన్ సింగ్ బిస్త్ గెలిచారు. ఇక మూడో స్థానంలో నిలిచిన తాహిర్ హుస్సేన్‌కు 33,474 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలీ మెహందీకి కేవలం 11,763 ఓట్లు మాత్రమే పడ్డాయి.

ఓట్ల శాతం పరంగా చూస్తే బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్‌కు 42.36 శాతం.. ఆప్ అభ్యర్థి ఆదిల్ అహ్మద్ ఖాన్‌కు 33.62 శాతం.. ఎంఐఎం అభ్యర్థి తాహిర్ హుస్సేన్‌కు 16.64 శాతం వచ్చాయి. అయితే ఈ ఎన్నికల్లో తాహిర్ హుస్సేనే గెలవకపోయినప్పటికీ ఆయనకు మంచి ఓట్లే పడ్డాయి. ఈ నియోజకవర్గంలో ఆప్‌కు పడే ముస్లిం ఓట్లు కాస్తా.. ఎంఐఎం అభ్యర్థికి పడటంతో ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్ గెలిచారనే వాదనలు వినిపిస్తున్నాయి.

ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితుడిగా ఉన్న తాహిర్ హుస్సేన్ బెయిల్‌పై బయటికి వచ్చి ముస్తాఫాబాద్ ఎన్నికల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా ఈ ఎన్నికల్లో తాహిర్ హుస్సేన్ కోసం ప్రచారం చేశారు. ఇక ముస్తాఫాబాద్‌లో 2.6 లక్షల మంది ఓటర్లు ఉండగా.. అందులో 40 శాతం ముస్లింలు, 60 శాతం హిందువులు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎంఐఎం తరఫున తాహిర్ హుస్సేన్ బరిలోకి దిగడంతో ముస్లిం ఓట్లను చీల్చి బీజేపీకి లబ్ధి చేకూర్చారని కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు ఎన్నికల ప్రచారంలోనే ఆరోపించాయి. 2020 ఫిబ్రవరి 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఈశాన్య ఢిల్లీలో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లలో మొత్తం 53 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. వారిలో 40 మంది ముస్లింలు ఉండగా..

మరో 13 మంది హిందువులు ఉన్నట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఆ సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా ఉన్న తాహిర్ హుస్సేన్‌పై.. అల్లర్లలో అతని పేరు తెరపైకి రావడంతో ఆప్ ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇక ఐబీ ఉద్యోగి అంకిత్ శర్మ హత్యతో పాటు పలు కేసులు కూడా తాహిర్ హుస్సేన్‌పై నమోదయ్యాయి. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం తాహిర్ హుస్సేన్‌పై 10 ఎఫ్ఐఆర్లు, ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు ఉన్నాయి. అతడికి సుమారు రూ.42 లక్షల చరాస్తులు. ఆయన భార్య పేరుతో రూ.43 లక్షల విలువైన చరాస్తులు ఉన్నాయి. స్థిరాస్తుల విషయానికొస్తే ఆయనకు రూ.8.85 కోట్లు.. ఆయన భార్యకు రూ.9 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయి.

# యూఎస్ఎయిడ్‌పై ట్రంప్‌నకు ఎదురుదెబ్బ

సహాయ సంస్థ 'యూఎస్ఎయిడ్'ను నిర్వీర్యం చేసేందుకు అధ్యక్షుడు ట్రంప్, ఆయన స్నేహితుడు ఎలాన్ మస్క్‌లు చేపట్టిన చర్యలకు బ్రేక్ పడింది. ఈ సంస్థలో పనిచేస్తున్న వేలమంది సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించే ప్రణాళికలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఫెడరల్ న్యాయమూర్తి ఒకరు ఆదేశించారు.



సహాయ సంస్థ యూఎస్ఎయిడ్'ను నిర్వీర్యం చేసేందుకు అధ్యక్షుడు ట్రంప్, ఆయన స్నేహితుడు ఎలాన్ మస్క్‌లు చేపట్టిన చర్యలకు బ్రేక్ పడింది. ఈ సంస్థలో పనిచేస్తున్న వేలమంది సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించే ప్రణాళికలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఫెడరల్ న్యాయమూర్తి ఒకరు ఆదేశించారు. విదేశాల్లో పనిచేస్తున్న యూఎస్ఎయిడ్ సంస్థ సిబ్బంది, వారి కుటుంబాలను ప్రభుత్వ ఖర్చుతో అమెరికాకు తీసుకువచ్చేందుకు 30 రోజుల పరిపాలనా పరమైన సెలవులో ఉంచడానికి సంబంధించిన ఆదేశాలనూ అడ్డుకునేందుకు యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్ల్ నికోల్స్ అంగీకరించారు. అధ్యక్షుడి ఆదేశాలు అమెరికా సిబ్బంది, వారి భార్యాపిల్లలను అనవసరమైన ప్రమాదంలో పడేస్తాయని, ఆర్థికంగా నష్టం చేకూరుస్తాయని ఈ సందర్భంగా న్యాయమూర్తి పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు బైడెన్ ప్రభుత్వ రహస్య సమాచారాన్ని పొందే వీలును ట్రంప్ రద్దు చేశారు. బైడెన్ రహస్య సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం లేదని, ఆయనకు రోజువారీ ప్రాతిపదికన సమాచారం నివేదించే సదుపాయాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించారు. "2021లో బైడెన్ అప్పటికి దేశ మాజీ అధ్యక్షుడినైన నాకు జాతీయ భద్రత గురించి సమాచారం అందించకుండా దేశ గూఢచార విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. నేను అదే సంప్రదాయాన్ని అనుసరిస్తున్నా" అని ట్రంప్ 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# ఢిల్లీ సీఎం పదవికి ఆతిశీ రాజీనామా..

ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపించారు. ఢిల్లీలో ఇప్పటివరకు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ఈ ఎన్నికల్లో ఓడిపోయి.. బీజేపీ గెలిచింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు వీలుగా ఆతిశీ రాజీనామా చేశారు. మరోవైపు.. ఆప్ అగ్రనేతల్లో కేజ్రీవాల్, మనీష్ సిసోడియా ఓడిపోయినా.. ఆతిశీ మాత్రం తన నియోజకవర్గం లో విజయం సాధించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. మొత్తం 70 స్థానాలు ఉన్న ఢిల్లీ అసెంబ్లీలో ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. ఈ ఫలితాల్లో అధికార ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితం కాగా.. ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ 48 స్థానాల్లో గెలిచి.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేసింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీలో అధికార మార్పు జరగనుంది. ఇందుకోసం ఇప్పటివరకు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆతిశీ.. ఆదివారం రాజీనామా చేశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనాకు తన రాజీనామా లేఖను.. ఆతిశీ సమర్పించారు.



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా అగ్రనేతలు ఓటమి పాలయ్యారు. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సౌరభ్ భరద్వాజ్ ఘోర ఓటమిని చవిచూశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ మాత్రం కల్కాజీ నియోజకవర్గం నుంచి స్వల్ప తేడాతో గెలుపొందారు. ఒకానొక దశలో వెనుకంజలో ఉన్న ఆతిశీ.. చివర్లో పుంజుకుని బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరిపై 3521 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అయితే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మాట్లాడిన ఆతిశీ.. ఈ ఎన్నికల్లో ఓటమి ఆప్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని పేర్కొన్నారు. ఇక తనపై నమ్మకం ఉంచి.. తనను గెలిపించినందుకు తన నియోజకవర్గం కల్కాజీ ఓటర్లకు ఆతిశీ ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ చేస్తున్న అక్రమాలు, అవినీతికి వ్యతిరేకంగా తమ పార్టీ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని ఆతిశీ స్పష్టం చేశారు.

# బస్సును ఢీకొట్టిన ట్రక్కు.. మంటలు చెలరేగి 41 మంది సజీవ దహనం

మెక్సికో దేశంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అతి వేగంగా వచ్చిన ఓ ట్రక్కు.. బస్సును ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంట లు చెలరేగి.. బస్సు తగలబడిపోయింది. ఈ ఘటనతో ఆ బస్సులోని 41 మంది కాలిబూడి దయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది.. సంఘటనా స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలు కాలిపోవ దంతో వాటిని గుర్తించడం కష్టంగా మారింది. మెక్సికోలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సును.. ట్రక్కు ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ట్రక్కు ఢీకొట్టడంతో బస్సులో మంటలు అంటు కున్నాయి. చూస్తుండగానే క్షణాల్లో మంటలు బస్సు మొత్తం వ్యాపించాయి. దీంతో ఆ బస్సులో ఉన్న ప్రయాణికులు బయటకు రావడ ం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే వారికి మంటలు అంటుకోవడంతో ఏకంగా 41 మంది ప్రయాణికులు ఆ బస్సులోనే మంటలు అంటుకుని.. సజీవ దహనం అయ్యారు. మరికొందరు గాయాలతో బయటపడి ప్రాణాలు దక్కించుకున్నారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 48 ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ట్రక్కు డ్రైవర్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడిం చారు. దక్షిణ మెక్సికోలోని కాన్కున్ నుంచి టబాస్కోకు బస్సు వెళ్తుండగా.. ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మొత్తం బస్సులో 48 మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండగా.. అందులో 38 మంది ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు ప్రాణాలు కోల్పోయారు. ఇక ఈ ప్రమాదానికి కారణం అయిన ట్రక్కు డ్రైవర్ కూడా ఈ ప్రమాదంలో చనిపోయినట్లు అధికారులు గుర్తించారు. ట్రక్కు ఢీకొన్న వెంటనే బస్సులో మంటలు చెలరేగడంతో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుందని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఇప్పటివరకు దాదాపు



అన్ని మృతదేహాలను వెలికితీశామని చెప్పిన అధికారు లు.. మరికొన్ని అందులోనే ఉండిపోయినట్లు వెల్లడించారు. ప్రమాదం ధాటికి బస్సు పూర్తిగా దగ్ధమైనట్లు అధికారులు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి వివరాలను సేకరించి.. వారి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని.. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. అయితే మృతదేహాలు మంటల్లో పూర్తిగా కాలిపోవడంతో.. వారిని గుర్తించడం కష్టంగా మారిందని చెబుతున్నారు. ఈ ఘోర ప్రమాదం పై టబాస్కో రాష్ట్రంలోని కోమల్‌కాల్కో నగర మేయర్ ఓవిడియో పెరాల్టా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాన్కున్ నుంచి టబాస్కోకు వెళ్లే బస్సు ప్రమాదానికి గురి కావడం పట్ల తీవ్రం గా చింతి స్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుం బాలకు సంతాపం తెలియజేశారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. ఇక గాయపడిన వారిని హుటాహుటిన సమీపంలో ఉన్న ఆస్పత్రికి తర లించి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు వెల్లడిం చారు. ఈ బస్సు ప్రమాద ఘటనపై సదరు బస్సు ఏజెన్సీ స్పందించింది. ప్రమాద సమయంలో బస్సు పరిమిత వేగంలోనే ప్రయాణిస్తోందని.. ప్రమాదానికి గల కారణం ఏంటి అనే దానిపై ఆరా తీస్తున్నామని వివరించింది. ఈ కేసు దర్యాప్తులో అధికారులకు పూర్తిగా సహకరిస్తామని బస్సు కంపెనీ స్పష్టం చేసింది.



# బ్రెస్ట్‌లో కణితులు ఉంటే క్యాన్సర్ వచ్చినట్లేనా..



రొమ్ముల్లో క్యాన్సర్ ఉంటే కణుతులు ఉంటాయి. అయితే, కణుతులన్నీ క్యాన్సర్ అనుకోవచ్చా.. ఇవి ఎందుకొస్తాయి. దీనికి కారణాలు ఏంటో డాక్టర్ సుధా సిన్హా, క్లినికల్ డైరెక్టర్ అండ్ మెడికల్ అంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ అంకాలజీ హెమటాలజీ, కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ, హైదరాబాద్ చెబుతున్నారు. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఫైబ్రోసిస్టిక్ మార్పులు.. హార్మోన్ల మార్పుల వల్ల మన బాడీలో మార్పులు వస్తాయి. వీటి కారణంగా రొమ్ములో గడ్డలు ఏర్పడతాయి. దీనిని ఫైబ్రోసిస్టిక్ మార్పులు అంటారు. హార్మోన్ల మార్పుల వల్ల వచ్చే కణితుల వల్ల క్యాన్సర్స్ రావు. రొమ్ములు హార్మోన్ల మార్పులతో మారుతుంటాయి. ఈ రకమైన రొమ్ము గడ్డలు రొమ్ములోపల ఓ ముద్దలా కనిపిస్తాయి. తాకిన గడ్డలుగా ఉండొచ్చు. రొమ్ము కణితులు ప్రమాదకరం కానప్పటికీ, అవి ఇబ్బందిగా మారతాయి.

ఫైబ్రోడెనోమాస్.. ఇది మరో రొమ్ము కణితి. క్యాన్సర్ లేనిది. ఇవి రొమ్ములోని ముద్దలు. తాకినప్పుడు కదులుతాయి. అవి గుండ్రంగా ఉంటాయి. తాకినప్పుడు మృదువుగా అనిపిస్తాయి. ఈ కణితులు సాదారణంగా యువతుల్లో కనిపిస్తాయి. ముఖ్యంగా 20 ఏళ్ళ బాలికల్లో ఇవి సర్వసాదారణం నొప్పిలేని గడ్డలు కనిపిస్తే డాక్టర్స్‌ని కలవడం ముఖ్యమని గుర్తించండి.

**బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు..**

తిత్తి.. తిత్తి అనేది రొమ్ము కణజాలంలో ద్రవంతో నిండి ఉంటుంది. ఇవి రొమ్ములో గుండ్రంగా, అండాకారంలో ఉంటాయి. చిన్నగా ఉంటాయి. కొంతమందిలో పెద్దగా ఉంటాయి.. పరీయిడ్స్, హార్మోన్ల మార్పుల కారణంగా ఈ తిత్తులు ఏర్పడతాయి. మీకు దీని వల్ల నొప్పిగా ఉంటే మీరు మీ డాక్టర్‌ని కలవొచ్చు. తిత్తి వల్ల ఇబ్బంది ఉంటే డాక్టర్స్ వాటిని పరీక్షించి తొలగిస్తారు.

అడెనోసిస్.. ఇది తల్లిపాలను ఉత్పత్తి చేసే గ్రంథి కుంచించుకుపోయినప్పుడు వస్తుంది. దీని సైజుని పెంచి రొమ్ములో గడ్డలు ఏర్పడేలా చేస్తుంది. అలాగే మంచి కొవ్వు కూడా వస్తుంది. గ్రంథి కణజాలంలో ఈ తేడా ఎప్పుడూ క్యాన్సర్‌కి కారణం కాదు. మీ రొమ్ములు పెద్దగా ఉన్నట్లనిపిస్తే మీరు ట్రీట్‌మెంట్ కోసం డాక్టర్‌ని సంప్రదించొచ్చు. గాయాలు... రొమ్ముపై తాకిన గాయలు రొమ్ములో గడ్డలకి కారణమవుతాయి. గాయపడిన ప్రదేశంలో రక్తం గడ్డ కట్టడం, కణాలతో సమస్యలు వంటివి కారణాలు. ఇలా కనిపిస్తే వెంటనే ట్రీట్‌మెంట్ తీసుకోవాలి. గడ్డలు కనిపిస్తే.. చాలా మంది రొమ్ములో గడ్డలు కనిపించినప్పుడు బాధపడతారు. డాక్టర్ దగ్గరికి వెళ్ళకముందే క్యాన్సర్ అని భయపడతారు. ఇలాంటివి మానసికంగా బలహీనపరిచి ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. అందుకే, రొమ్ములో గడ్డలని గమనిస్తే వెంటనే డాక్టర్‌ని కలిసి చెకప్ చేసి ట్యూమర్ ఏంటో తెలుసుకుని ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చు.



# నెగెటీవ్ ఎనర్జీ వస్తుంది..



ఇంటిని ఎలా పడితే అలా ఉంచొద్దు. దీని వల్ల కొన్ని నష్టాలు ఉంటాయి. అదే విధంగా, గుమ్మంలో కొన్ని వస్తువులు పెట్టకపోవడమే మంచిది. అవేంటో చూద్దాం. ఇంటి గుమ్మం లక్ష్మీని ఆహ్వానించే భాగమని చెప్పొచ్చు. అందుకే, ఇంటి ముందు భాగమైన గుమ్మాన్ని సరిగ్గా ఉంచాలి. అంతేకాకుండా, కొన్ని వస్తువులు పెట్టకుండా చూసుకోవాలి. లేదా వీటిని పెడితే చాలా నెగెటీవ్ వైబ్రేషన్స్ వస్తాయి. మరి అలా గుమ్మం ముందు పెట్టకూడని వస్తువులు ఏంటో చూద్దాం. ఇంటి గుమ్మం ఎప్పుడు ఎప్పుడు కూడా వెలుగు ఉండాలి. చీకటి అస్సలు ఉండకూడదు. దీని వల్ల నెగెటీవ్ ఎఫెక్ట్ వస్తుంది. ఎక్కువగా వెలుతురు ఉండేలా చూడండి. వీలైతే కొన్ని లైట్స్ పెట్టడం మంచిది. ఇంటి ముందు ముళ్ళు, ముళ్ళ చెట్లని పెట్టకూడదు. కాక్టస్, గులాబీ వంటి వాటిని పెట్టకపోవడం మంచిది. వీటి బదులు పూల మొక్కలు పెట్టొచ్చు. అయితే, గులాబీ మొక్కలు పెట్టకూడదు. వీటిని కూడా గుమ్మానికి ఎదురుగా కాకుండా పక్కన పెట్టాలి. అలానే, సాధారణంగా ఎండిన, వాడిపోయిన మొక్కలు పెట్టకపోవడం మంచిది. దీని వల్ల దురదృష్టం వస్తుంది. ఇంటి గుమ్మంలో, ముందు తలుపు దగ్గర అద్దాలు పెడతారు. ఇది నెగెటీవ్ ఎనర్జీని తీసుకొస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, అద్దాలు, గాజు పదార్థాలు ఉండకుండా ముందు నుంచీ జాగ్రత్తగా ఉండాలి. అదే విధంగా ఇంటికి ఎదురుగా కత్తులు, గొడ్డల్లు, గునపాల వంటివి పెట్టకపోవడమే మంచిది. దీని వల్ల ప్రమాదాలు ఎదురవుతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని స్టోర్ రూమ్‌లో ఓ మూలన పెట్టేస్తే మంచిది.

విరిగిన వస్తువులని ఇంటి ముందు పెట్టడం అంత మంచిది కాదు. దీని వల్ల అశుభం. దీని వల్ల జీవితంలో సమస్యలు వస్తాయని పండితులు చెబుతారు. అయితే, అలా కాకుండా విరిగిన వస్తువులని ఎప్పటికప్పుడు పారేయడమో, పక్కన పెట్టడమో చేయడం మంచిది. అదే విధంగా, చాలా మంది చెప్పులని ఇంటి గుమ్మానికి ఎదురుగా పెడతారు. కానీ, అలా అస్సలు పెట్టకపోవడమే మంచిది. అందుకే గుమ్మానికి పక్కన పెట్టడం మంచిది. ఈ చెప్పులని ఎలా పడితే అలా పారేయకుండా ఓ స్టాండ్ తీసుకుని చక్కగా అమర్చాలి. చెత్తను ఇంటి గుమ్మంలో, తలుపు దగ్గర అస్సలు పెట్టొద్దు. ఇది అంతగా మంచిది కాదు. ఇది నెగెటీవ్ ఎనర్జీని తీసుకొస్తుంది. అందుకే ఇంటి ముందు పెట్టకుండా వెనకాల పెట్టడం మంచిది. అదే విధంగా, చెత్తని కూడా ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం మంచిది.







# మొటిమలు ఇబ్బంది పెడుతున్నాయా..

మొటిమలు..

సౌందర్యపరంగా అమ్మాయిలు, అబ్బాయిలను ఎక్కువగా ఇబ్బందిపెట్టే సమస్య ఇది. కాలుష్యం, శరీరంలో వేడి, అధిక సెబమ్ విడదల కావడం, హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపాలు, జన్యుపరమైన సమస్యలు వంటి కారణాల వల్ల మొటిమల సమస్య ఎక్కువగా ఇబ్బందిపెడుతుంది. మొటిమలు, మొటిమల కారణంగా వచ్చే మచ్చలు మిమ్మల్ని అందవిహీనంగా మారుస్తాయి. మొటిమల సమస్యకు చెక్ పెట్టడానికి, చాలా మంది ఎక్స్‌టర్నల్ కేర్ మాత్రమే తీసుకుంటారు. అయితే ఇది మాత్రమే పరిష్కారం కాదు. మొటిమలను మాయం చేయడానికి.. మన ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఈ చర్మ సమస్యలను నివారించాలంటే ముందుగా శరీరాన్ని బాగా హైడ్రేట్‌గా ఉంచుకోవాలి. అదనంగా, రోజువారీ ఆహారంలో కొన్ని పోషకాలను చేర్చుకోవాల్సి ఉంటుంది. ఆ పోషకాలు ఏంటో, ఏయే ఆహారాల్లో ఎక్కువగా ఉంటాయో ఈ స్టోరీలో చూసేయండి. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్‌లో శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మం మంట, వాపును తగ్గిస్తుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ చర్మంలో సెబమ్ స్రావాన్ని సాఫీగా ఉంచి.. మొటిమలు, ఓపెన్ పోర్స్‌ను నివారిస్తుంది. ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని హైడ్రేట్‌గా, మృదువుగా ఉంచుతాయి. సాల్మన్, మారికేలా, సార్డినెస్, అవిసె గింజలు, చియా గింజలు, వాల్‌నట్‌లు, ఆలివ్ నూనె, అవకాడోలో ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి.

మీరు మొటిమల సమస్యతో బాధపడుతుంటే.. మీ డైట్‌లో ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ రిచ్ ఆహారం కచ్చితంగా తీసుకోవాలి. ఈ టిప్‌తో పింపుల్స్ మాయం..! జింక్ రిచ్ ఫుడ్స్.. జింక్ చర్మంలో సెబమ్ ఉత్పత్తిని నియంత్రించి.. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మొటిమలు, చర్మంపై చికాకు, దురద వంటి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. జింక్‌లో గాయాలను నయం చేసే గుణాలు పుష్కలంగా ఉంటాయి. జింక్ చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. గుమ్మడికాయ గింజలు, శనగలు, చిక్కుళ్లు, నట్స్, తృణధాన్యాలు, పాల ఉత్పత్తులు వంటి ఆహార పదార్థాల్లో జింక్ సమృద్ధిగా ఉంటుంది. వీటిని మన డైట్‌లో చేర్చుకుంటే.. మొటిమలు, చర్మం మంట తగ్గుతుంది. యాంటీఆక్సిడెంట్స్.. యాంటీఆక్సిడెంట్లు మన శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. తద్వారా చర్మానికి నష్టం జరగకుండా, మొటిమలు రాకుండా ఉంటాయి. కెమికల్స్ వల్ల కలిగే ఆక్సికరణ ఒత్తిడి తగ్గించి, వాపులను తగ్గిస్తుంది. విటమిన్ సి పుష్కలంగా ఉండే ఆహారాలలో ఈ యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. సిట్రస్ పండ్లు, స్ట్రాబెర్రీలు, కీవీ పండు, క్యాప్సికమ్, గ్రీన్ టీ, ముదురు ఆకుపచ్చ ఆకు కూరలు, ఆకు కూరల్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ప్రో–బయోటిక్స్.. మన గట్ ఆరోగ్యంగా ఉండే.. చర్మమూ ఆరోగ్యంగా ఉంటుంది. గట్‌లోని మంచి బ్యాక్టీరియా, జీర్ణ ఎంజైమ్‌లు బ్యాలెన్స్‌లో లేనప్పుడు వాపు వస్తుంది. ఈ వాపులు మొటిమలు వంటి చర్మ సమస్యలను కూడా ప్రేరేపిస్తాయి. వీటిని నివారించాలంటే ప్రో–బయోటిక్ ఫుడ్స్ తీసుకోవడం చాలా అవసరం. సూక్ష్మపోషకాలను పెంచుతుం, ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. దీనివల్ల ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది, చర్మ సమస్యలను నివారించవచ్చు. పెరుగు, పచ్చళ్లు, మజ్జిగ, కిమ్చి, ఇతర పులియబెట్టిన ఆహార పదార్థాల్లో ప్రో బయోటిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. చర్మం ఆరోగ్యంగా ఉండటానికి, శరీరం హైడ్రేట్‌గా ఉండటే చాలా ముఖ్యం. చర్మం హైడ్రేట్‌గా ఉంటే.. సెబమ్ స్రావం అదుపులో ఉంటుంది. తద్వారా మొటిమలను నివారించవచ్చు. మీ డైట్‌లో నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారం పదార్థాలను ఎక్కువగా తీసుకోండి. కీరా, పుచ్చకాయ, కమల, సెలరీ వంటి ఆహార పదార్థాలను తీసుకోండి. వీటిలో పోషకాలూ సమృద్ధిగా ఉంటాయి.

# రంధ్రాలు పోతాయి..

ముఖంపై రంధ్రాలు ఉంటే వాటిని కనిపించకుండా ఉండేందుకు కొంతమంది మేకప్ కన్సీలర్, ఫౌండేషన్ రాస్తుంటారు. అలాంటివి రాయడం వల్ల ఆ రంధ్రాల్లో ఈ ఫౌండేషన్స్ ఉంటుంది. అది సమస్యని పెద్దగా చేస్తుంది. అలా కాకుండా నేచురల్‌గా రంధ్రాలను తగ్గించేందుకు కొన్ని టిప్స్ వాడాలి. వాటి వల్ల సమస్య తగ్గుతుంది. రంధ్రాలు రావడానికి కారణాలు ఉన్నాయి. వాటిలో కొన్నీ డీహైడ్రేషన్, కెమికల్స్ ఎక్కువగా వాడడం, హార్మోన్స్ ఇన్‌బ్యాలెన్స్, ఒత్తిడి ఆందోళన, పోషకాహార లోపాలు ఇలా చాలా కారణాలు ఉన్నాయి. వీటన్నింటికి ఖరీదైన ట్రీట్‌మెంట్ బదులు కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో చూడండి.

వాడే విధానం.. ముందుగా చెప్పిన పదార్థాలన్నీ ఓ గిన్నెలో వేసి బాగా కలిపి ముఖానికి అప్లై చేసి గుండ్రంగా మసాజ్ చేయాలి.10 నుంచి 15 నిమిషాల పాటు ఇలా చేయాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి. ఇలా చేయడం వల్ల చర్మ రంధ్రాల్లో ఉన్న మురికి, మృతకణాలు బయటకొస్తాయి. ఇలా వారానికి రెండు, మూడు సార్లు చేస్తే రంధ్రాలు తగ్గుతాయి.





దోసకాయ రసం 4 చెంచాలు, రోజ్ వాటర్ 2 స్పూన్లు. ముందుగా రోజ్ వాటర్, దోసకాయ రసం రెండింటినీ గిన్నెలో బాగా మిక్స్ చేసి ముఖంపై అప్లై చేయండి. 15 నిమిషాల తర్వాత నీటితో ముఖాన్ని క్లీన్ చేయాలి. రెగ్యులర్‌గా ఇలా చేస్తే ముఖంపై ముడతలు తగ్గి రంధ్రాలని కూడా తగ్గిస్తాయి. యవ్వనంగా ఉంటారు. శనగపిండి 1 చెంచా, పసుపు పావు చెంచా, పెరుగు 2 చెంచాలు, ఆలివ్ ఆయిల్ 1 చెంచా, వాడే విధానం..

ముందుగా శనగపిండి, పసుపు, ఆలివ్ ఆయిల్ పెరుగుతో కలిపి ఓ గిన్నెలో మెత్తగా పేస్టులా చేయాలి. మీ ముఖాన్ని చక్కగా క్లీన్ చేసి 20 నిమిషాల పాటు అలానే ఉండి ఆ తర్వాత ముఖాన్ని మృదువుగా మసాజ్ చేయాలి. తర్వాత చల్లని నీటితో క్లీన్ చేయాలి. శనగపిండి చర్మ రంధ్రాల్లో మలినాలని తొలగిస్తుంది. పసుపులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు చర్మంపై బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లని దూరం చేస్తాయి. ఆలివ్ ఆయిల్ చర్మాన్ని మృదువుగా, రంధ్రాలను తగ్గిస్తుంది. ముందుగా పెరుగులో శనగపిండి కలిపి 15 నిమిషాల పాటు అలానే ఉంచండి. తర్వాత నెమ్మదిగా నీరు చల్లి వేళ్ళతో మృదువుగా మసాజ్ చేసి క్లీన్ చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు మాత్రమే చేయాలి.

# పేలను తరిమి కొట్టేయండి

స్కూల్, కాలేజీ పిల్లలు ఎదుర్కొనే పెద్ద సమస్య పేలు. ఎక్కడ్నుంచి వస్తాయోగానీ పిల్లల తలల్లోకి కుప్పలుగా పేలు చేరతాయి. పేలు కారణంగా విపరీతమైన దురద ఇబ్బందిపెడుతుంది. దీంతో హెయిర్ ఫాల్ సమస్య కూడా ఎక్కువవుతుంది. పేలను వెతికి తీయడం అమ్మలకు పెద్ద సమస్యే. ఇవి ఒక పట్టాన వదలవు. పేల దువ్వెనతో దువ్వినప్పుడు కాస్త తగ్గుతాయి కానీ, వాటి గుడ్లు మళ్లీ కొన్ని రోజులకే పేలుగా మారతాయి. పేల సమస్యను నివారించడానికి మార్కెట్‌లో షాంపూలు, ఆయిల్స్ ఉన్నా.. వాటి కారణంగా దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. పేల సమస్యను చెక్ పెట్టడానికి సులభమైన ఇంటి చిట్కాలు సహాయపడతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

ఈ నూనెతో చెక్ పెట్టండి..

పావు లీటరు కొబ్బరి నూనె, కప్పు వేప గింజలు తీసుకోవాలి. కొబ్బరినూనెను సన్నని సెగపై 20 నిమిషాలు వేడి చేయాలి. ఆ తర్వాత పొయ్యి మీద నుంచి దించి.. నూనె వేడిగా ఉన్నప్పుడే వేప గింజలు వేసి వారం రోజుల పాటు కదపకుండా అలాగే ఉంచాలి. ఆ తర్వాత దాన్ని తలకు అప్లై చేసుకొని గంట తర్వాత తలస్నానం చేయాలి. వారానికోసారి ఇలా చేస్తుండాలి. ఇలా చేస్తే.. నాలుగు నుంచి ఐదు వారాల్లోనే తలలో పేలు తగ్గుతాయి. ఈ నూనెను ఒకసారి తయారుచేసుకుంటే ఆరు నెలల వరకు ఉపయోగించుకోవచ్చు. వేప గింజలను నూనెలో అలాగే ఉంచాలే తప్ప వడకట్టకూడదు. యాపిల్ సైడర్ వెనిగర్ పేల సమస్యకు ఎఫెక్టివ్ చెక్ పెడుతుంది. అరకప్పు యాపిల్ సిడార్ వెనిగర్‌లో రెండు కప్పుల నీళ్లు కలిపి జుట్టుకు పట్టించండి. పదినిమిషాల తర్వాత దువ్వండి. ఇలా చేస్తే.. పేలు బయటకు వచ్చేస్తాయి. ఇలా వారానికి రెండు మూడుసార్లు చేస్తే మంచి రిజల్ట్స్ ఉంటాయి.



పేలను తరిమికొట్టడానికి వెల్లుల్లి అద్భుతంగా పని చేస్తుంది. ముందుగా కొన్ని వెల్లుల్లి రెబ్బలను మెత్తగా నూరి, దానికి కాస్త నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి మునివేళ్లతో సున్నితంగా మర్ధన చేయాలి. దీన్ని అరగంట సేపు ఉంచి.. గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఆ తర్వాత చిక్కుదువ్వెనతో దువ్వాలి. అప్పుడు పేలు మొత్తం రాలిపోతాయి. వేపాకు మెత్తగా నూరి.. అందులోకి రెండుచుక్కలు ఆలివ్ ఆయిల్ కలిపి.. జుట్టు కుదుళ్లకు పట్టించాలి. గంట తర్వాత స్నానం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. పేలు మాయం అవుతాయి. బాదం, కొబ్బరి నూనెను డబుల్ బాయిలర్ మెథడ్‌లో వేడి చేయండి. గోరువెచ్చని నీళ్లతో.. తలకు పట్టించి పొద్దున్నే తలస్నానం చేసి, దువ్వెనతో దువ్వాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తుండడం వల్ల తలలో పేలు చేరకుండా ఉండడమే కాకుండా, జుట్టుకు మెరుపు వస్తుంది. జుట్టు కుదుళ్లు బలంగా ఉంటాయి. ఆలివ్‌నూనె.. ఇది జుట్టుకి పోషణ అందించడమే కాదు, పేల సమస్యకీ పరిష్కారం చూపిస్తుంది. ఆలివ్ నూనెని తలకు బాగా పట్టించి... కాసేపయ్యాక దువ్వి చూడండి. ఇలా వారానికి మూడు సార్లుచేస్తే.. పేలు మాయం అవుతాయి.



# కాళ్ల పగుళ్లు ఎందుకొస్తాయో తెలుసా..?

కాళ్ల పగుళ్లను దాచుకుంటున్నారా.. ఇది మీ సమస్యకు పరిష్కారం అనుకుంటున్నారా.. ఒకవేళ మీ సమాధానం అవును అంటే.. మీ తప్పు చేస్తున్నట్లే. పగిలిన పాదాలను ఎదుటివారికి కనపడకుండా దాచుకోవడం కంటే.. ఆ సమస్యకు పరిష్కారం కనుక్కోవడం చాలా ముఖ్యం. కొందరిలో కాళ్లమీద పగుళ్లు చాలా లోతుగా ఏర్పడి నొప్పిని కలిగిస్తుంటాయి. మరీ ముఖ్యంగా మడమల మీద ఈ పగుళ్లు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. అసలు కాళ్ల పగుళ్లు ఏర్పడటానికి కారణాలు ఏమిటి, వీటిని ఎలా నివారించాలో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

చర్మం పొడిబారితే.. చర్మం పొడిబారితే..

పొడి చర్మం కారణంగా కాళ్ల పగుళ్లు ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పాదాల చర్మం పొడిగా ఉంటే.. స్థితిస్థాపకత, వశ్యతను కోల్పోతుంది, చివరికి మడమల పగుళ్లకు దారితీస్తుంది.

తరచుగా ఓపెన్ బ్యాక్, హై హీల్స్ ధరించే మహిళలకు పాదాలపై ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. పాదాలపై స్ట్రెస్ పెరిగితే.. కాళ్ల పగుళ్లు వచ్చే అవకాశం ఉంది. పాదల పగుళ్లను నివారించానికి, సౌకర్యంగా ఉండే చెప్పులు వేసుకోవడం మేలు.

వయసు పెరిగే కొద్దీ చర్మం తేమతోపాటు స్థితిస్థాపకతను కోల్పోతుంది. దీని వల్ల మీ ముఖం, మెడ మాత్రమే కాదు.. మీ మడమలు కూడా ఎఫెక్ట్ అవుతాయి. దీని కారణంగా కాళ్ల పగుళ్లు ఏర్పాడతాయి.?





తేమ లేకపోతే.. మీ పాదాలను మాయిశ్చరైజ్ చేయకపోతే.. పొడిగా మారతాయి, పగుళ్లు ఏర్పడతాయి. ముఖ్యంగా స్నానం చేసిన తర్వత.

మీరు ఎక్కువసేపు నిలబడినా, నడిచినా పాదాలపై ఒత్తిడి పెరుగుతుంది. దీని కారణంగా కాళ్ల పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంది.



కొన్ని ఆరోగ్య సమస్యల కారణంగానూ కాళ్ల పగుళ్లు వచ్చే అవకాశం ఉంది. డయా బెటిస్, థైరాయిడ్ సమస్యలు, సోరియాసిస్ వంటి సమస్యలు ఉన్న వ్యక్తులకు పాదాల పగుళ్లు ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉంది. మీ పాదాలను శుభ్రంగా ఉంచుకోండి. పాదాల పగుళ్లను నివారించడానికి.. మీ కాళ్లను గోరువెచ్చటి నీటిలో కాస్తంత ఉప్పు వేసి కాళ్లను కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచి, శుభ్రంగా కడుక్కోవాలి. అనంతరం పొడిక్లాత్‌తో తడి లేకుండా తుడవాలి. రాత్రి పడుకునేముందు పాదాల పగుళ్లకు వెన్న లేదా వ్యాజిలిన్ రాస్తే మృదువుగా అవుతాయి. రాత్రి పడుకునేముందు పాదాల పగుళ్ల పక్కబట్టలకు అంటకుండా సాక్స్ లేదా పాత దుప్పటి వేసుకోవచ్చు. తేనె మంచి యాంటీసెప్టిక్. తేనెలో నిమ్మరసం కలిపి పాదాలకు రాయడం వల్ల మంచి రిజల్ట్స్ ఉంటాయి. రాత్రి కొబ్బరినూనెను రాసి ఉదయం రుద్ది కడగాలి. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీమైక్రోబియల్ గుణాలు పగుళ్లను తగ్గిస్తాయి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.







# కన్నప్ప నుంచి మరో టీజర్ రిలీజ్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. ఈ సినిమాలో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఈ చిత్రం. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ చేస్తున్న ఈ చిత్రం తాజాగా మరో టీజర్‌ను వదిలింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. ఈ సినిమాలో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఈ చిత్రం. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ చేస్తున్న ఈ చిత్రం తాజాగా మరో టీజర్‌ను వదిలింది.
నాస్తికుడిగా ఉన్న కన్నప్ప శివ భక్తుడిగా
ఎలా మారాడు అనే కథతో ఈ సినిమా రాబోతున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఇక టీజర్ చివరిలో రుద్రుడిగా ప్రభాస్ లుక్స్ గూజ్ బంప్స్ తెప్పించాయి. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు.

## క్రేజీ పిక్స్‌తో మతిపోగొడుతున్న సీరత్ కపూర్

రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది.. కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రాజా రన్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది క్రేజీ బ్యూటీ సీరత్ కపూర్. ఆ తర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్

సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది. రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది.. కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. అయితే ఈ సినిమాలన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ కాగా.. ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత మరో సినిమాలో కనిపించలేదు. ఆమె చివరిసారిగా మా వింత గాథ వినుమా సినిమాలో నటించింది. ఇక ఇటీవల హిందీలో మారిచ్ అనే క్రైం థ్రిల్లర్ లో నటించింది. సీరత్ కపూర్ కేవలం నటి మాత్రమే

కాదు.. మంచి డాన్సర్ కూడా బాలీవుడ్ ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ గా చేసిన

సీరత్ కపూర్.. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఇదిలా ఉంటే.. తాజాగా ఆమె షేర్ చేసిన లేటేస్ట్ గ్లామర్ ఫోటోస్ వైరలవుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.





## వరుస ఛాన్స్‌లతో కావ్యథాపర్ బిజీ

టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకుంది. టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్‌లు అందుకుంది. కావ్య హీరోయిన్ గా తొలి సినిమా ఈ మాయ పేరేమిటో. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఏక్ మినీ కథ అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమా డైరెక్ట్‌గా ఓటీటీలో రిలీజ్ అయ్యి మంచి టాక్ సొంతం చేసుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది. బిచ్చగాడు 2, ఈగల్, ఊరు పేరు భైరవకోన, డబుల్ ఇస్మార్ట్, విశ్వం సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. ఇక ఈ అమ్మడు తన గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తుంది. సినిమాల రిజల్ట్ ఎలా ఉన్నా కూడా ఈ భామ తన అందచందాలతో మెప్పించింది. క ఇప్పుడు ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది.

## ప్రత్యేక పాత్రలతో అలరిస్తున్న సుప్రీత

సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్‌ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతురు సుప్రీత త్వరలోనే హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వనుంది. సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్‌గా సినిమా చేస్తుంది. మొన్నీమధ్యే అమర్ దీప్ హీరో గా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇక తాజాగా సురేఖావాణి సుప్రీత వెకేషన్స్ కు వెళ్లారు. అక్కడి నుంచి గ్లామరస్ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తున్నారు. సురేఖ వాణి, సుప్రీత ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. సుప్రీతా అందాలకు కుర్రాళ్ళు ఫిదా అయ్యారు. తాజాగా సుప్రీతా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. తన అందాలతో కుర్రాళ్ళ మతిపోగొట్టింది ఈ చిన్నది. పింక్ కలర్ డ్రస్‌లో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ క్యూట్ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

## నా ట్విటర్ ఖాతా హ్యాక్ అయింది : శ్రేయాఘోషల్



ఇండియన్ స్టార్ ప్లే బ్యాక్ సింగర్ శ్రేయా ఘోషల్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా హ్యాక్ అయినట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక పోస్ట్ పెట్టింది. నా ప్రియమైనా స్నేహితులకు అభిమానులకు ఒక విజ్ఞప్తి. నా ట్విట్టర్ / ఎక్స్ ఖాతా ఫిబ్రవరి 13 నుంచి హ్యాక్ అయింది. ఈ విషయంలో ఎక్స్ టీమ్‌ను సంప్రదించేందుకు నా వంతు ప్రయత్నం చేశాను. కానీ కొన్ని కొన్ని ఆటో జనరేటెడ్ స్పందనల తప్ప మరేమీ రాలేదు. ఇప్పటికీ ఖాతా నా ఆధీనంలోకి రాలేదు.

## జనరేటర్‌లో చక్కరపై స్పందించిన విష్ణు



తన ఇంట్లోని జనరేటర్‌లో మంచు విష్ణు చక్కెర పోశాడని అందుకే కరెంట్ ఆగిపోయిందని మంచు మనోజ్ కొన్ని రోజుల క్రితం ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తాను, తన భార్య ఇంట్లో లేనప్పుడు తమ అమ్మకు పుట్టినరోజు కేక్ ఇచ్చేందుకు ఇంటికి వచ్చిన విష్ణు బౌన్సర్లతో కలిసి జనరేటర్‌లో చక్కెర కలిపిన డీజిల్ పోశాడని ఆరోపించాడు. ఆ సమయంలో తమ తల్లి, 9 నెలల కూతురు, బంధువులు మాత్రమే ఇం ట్లో ఉన్నారని తెలిపాడు. అర్ధరాత్రి జనరేటర్లు పనిచేయలేదని, విద్యుత్ హెచ్చుతగ్గులు ఏర్పడ్డాయని, ప్రమాదం జరిగేలా కుట్ర చేశారని మనోజ్ ఆరోపించాడు. అయితే మనోజ్ చేసిన వ్యాఖ్యలపై తాజాగా ఒక చిట్ చాట్‌లో స్పందించాడు మంచు విష్ణు. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. ఈ సినిమాలో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఈ చిత్రం. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది .

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,